విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 27-03-2025 | సంపుటి : 11 | సంచిక : 70 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## వారికి పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వండి.. సీఎం ఆదేశాలు



అమరావతి, మార్చి 26: రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికారులకు పూర్తిస్థాయిలో అధికారాలు డెలిగేట్ చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్క్వార్టర్లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారుర. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ



న్యూఢిల్లీ: ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు.తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు.


## దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల మనోహర్



అమరావతి, మార్చి26: పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టు కుంటో ందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుం దన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవు తుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిం దర్ల ఇలా ఉచితంగా పంపిణీ చేస్తా మన్నారు. అయితే వీటిని ఒకే సారి కాకుండా నాలుగు నెలల కు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

## మద్యం స్కాంను తీవ్రంగా పరిగణించిన ఏపీ ప్రభుత్వం


అమరావతి: ఏపీ ముఖమంత్రి చంద్రబాబు తో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు భేటీ అయ్యారు. నిన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటి తరువాత బుధవారం చంద్రబాబుతో భేటీ జరిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మద్యం కుంభకోణం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం (ంఖ ఉనీలవతీనిఎవనిబి) తీవ్రంగా పరిగణించింది. మద్యం స్కాంపై కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. గత వైసీపి ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని ఎంపీ లావు పార్లమెంటులో చెప్పిన విషయం తెలిసిందే. రూ.4 వేల కోట్లను విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసి చర్చించారు. ఇవాళ ముఖ్యమంత్రిని కలిసి ఢిల్లీ పరిణామాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.కాగా ఢిల్లీ మద్యం కుంభకోణానికి ఎన్నో రెట్లు అధికంగా గత జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలో అక్రమ మద్యం వ్యాపారం జరిగిందని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం లోక్సభలో చేసిన తీవ్ర ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టి సారించారు. మంగళవారం పార్లమెంటు సమావేశాల మధ్యలోనే ఆయన్ను ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకొని వివరాలు తెలుసుకున్నారు. ఏపీ కుంభకోణంతో పోల్చితే ఢిల్లీ కుంభకోణం నీటి బొట్టంతేనని ఈ సందర్భంగా లావు ఆయనకు వివరించారు. సంబంధిత కీలక పత్రాలను అందజేశారు. రూ.90వేల కోట్ల మద్యం వ్యాపారంలో రూ.18 వేల కోట్లు దుర్వినియోగమయ్యాయని,



అవికాకుండా మరో రూ.4 వేల కోట్లు బినామీ పేర్లతో దుబాయ్, ఆఫ్రికాలకు తరలించారన్న ఆరోపణలపై హోంమంత్రి ఆరా తీశారు. హైదరాబాద్కు చెందిన ఎన్.సునీల్రెడ్డి రూ.2 వేల కోట్లను దుబాయ్కి తరలించిన కీలకపత్రాలను లావు అందించారు. ఈ లావాదేవీలపై ఈడీ క్షుణ్ణంగా దర్యాప్తు జరిపితే అనేక కీలక వివరాలు బయటపడతాయన్నారు. ఈ విషయంపై తాము క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిస్తామని అమిత్ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.ఏపీ మద్యం కుంభకోణం పర్యవసానాల వల్లే ఒక ఎంపీ రాజీనామా చేసి, రాజకీయాల నుంచి నిష్క్రమించారని కూడా లావు వివరించారు. రాష్ట్రంలోని 22 డిస్టిలరీలను చేజిక్కించుకుని అర్థంపర్థం లేని బ్రాండ్లతో 26 కొత్త కంపెనీలను ప్రారంభించారని, అంతర్జాతీయ బ్రాండ్లన్నింటినీ వెళ్లగొట్టారని తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణకు సీఎం ఆదేశం.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విచారణకు ఆదేశించారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు.అమరావతి, మార్చి 26: హైదరాబాద్కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్రి ద్విచక్ర వాహనంపై రాజమండ్రి వస్తుండగా ప్రవీణ్ పగడాల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే.పాస్టర్ వగడాల ప్రవీణ్ హఠాన్మరణంగ్ర్భాంతికి గురి చేసిందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో రోడ్డు ప్రమాదంగా గుర్తించారని.. వివిధ సంఘాలు పాస్టర్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



## సభలో నన్ను మాట్లాడనీయడం లేదు: స్పీకర్పై రాహుల్ తీవ్ర ఆరోపణ

న్యూఢిల్లీ: లోక్సభ స్పీకర్ ఓంబిర్లా తనను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సభా కార్యక్రమాలు అప్రజ్వామిక విధానంలో సాగుతున్నాయని, కీలక అంశాలను ప్రస్తావించేందుకు తాను పదేపదే విజ్ఞప్తి చేస్తు?న్నా పట్టించుకోవడం లేదని చెప్పారు. పార్లమెంటు వెలుపల మీడియాతో బుధవారంనాడు ఆయన మాట్లాడుతూ, అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదని, మాట్లాడేందుకు అవకాశం ఇమ్మని ఆయనను (స్పీకర్) కోరుతున్నప్పటికీ అనుమతించడం లేదని చెప్పారు. ఇది సభ నడిపే పద్ధతి కాదన్నారు.మహాకుంభమేళా గురించి ఇటీవల ప్రధాని మాట్లాడినప్పుడు తాను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నాననీ, కానీ పదేపదే అడ్డుకట్ట వేశారని రాహుల్ వాపోయారు. "నేనేమీ చేయలేక కూర్చుండి పోయాను. ఇప్పటికీ నేను మాట్లాడేందుకు ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యానికి చోటు లేదు" అని అన్నారు.దీనికి ముందు, బుధవారం సభా కార్యక్రమాల సమయంలో స్పీకర్ ఓంబిర్లా రాహుల్ను ఉద్దేశించి మాట్లాడుతూ, సభ గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలను పాటించాలని సూచించారు. సభ్యుల ప్రవర్తన సభా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం లేదని పలుమార్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సభలో తండ్రీకూతురు, తల్లీ కుమార్తె, భార్యాభర్తలు సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రతిపక్ష నేత 394 నిబంధన ప్రకారం నడుచుకుంటారని అశిస్తున్నానని అన్నారు. కాగా, స్పీకర్ ఏ సందర్భంలో ఈ సూచన చేశారనది మాత్రం వెంటనే తెలియలేదు.స్పీకర్కు సమాధానం ఇచ్చేలోపే..కాగా, స్పీకర్ తన గురించి వ్యాఖ్యలు చేసి దానిపై మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకుండానే సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ తెలిపారు. గత వారం కూడా తనకు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వలేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయని గుర్తు చేసారు.



## జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ పిటిషన్ను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ : జస్టిస్ యశ్వంత్ వర్మ నగదు వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. అత్యవసర జాబితా కోసం కేసులను మౌఖికంగా ప్రస్తావించే పద్ధతిని నిలిపివేయడంతో.. ఈ పిటిషన్ విచారణకు వస్తుందని సిజెఐ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై ఎఫ్ఐఆర్ అవసరమని న్యాయవాది కోర్టుకు సూచించారు. ఇది సరిపోతుందని, పిటిషన్ తదనుగుణంగా విచారణకు వస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్ విస్తృత ప్రయోజనాలకు సంబంధించినందున అత్యవసర విచారణ కోసం బెంచ్ ముందు జాబితా చేయాలని న్యాయవాది మాథ్యూస్ జె. నెడుంపరా సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఇటువంటి కేసు ఒక సాధారణ పౌరుడిపై ఉంటే సిబిఐ, ఈడి వంటి అనేక దర్యాప్తు సంస్థలు ఆ వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టేవని ఈ కేసులో సహ పిటిషనర్గా ఉన్న ఒక మహిళ కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది సహా మరో ముగ్గురు ఆదివారం పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.



# సంపాదకీయం

గురువారం 27-03-2025

## పొంచి ఉన్న ఆయిల్ సంక్షోభం...

పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎఉ?కవగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే. అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది. 2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది. ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ. స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి.

## బొలివియాలోనూ... నిత్యానందుడి ఆరాచకాలు

హైదరాబాద్, మార్చి 26, కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన స్వయం ప్రకటిత సన్యాసి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. నిత్యానంద ఇప్పుడు కైలాస సరిహద్దులను విస్తరించాలనుకుంటున్నాడని చెబుతున్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి. నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజనుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,455 గా ప్రతిపాదించారు. ఈ మేరకు బొలీవియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస" అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది. అంతర్జాతీయ కథనాల ప్రకారం, కైలాస ప్రతినిధులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి బొలీవియాలో చాలా నెలలుగా ఉన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి స్థానిక నాయకుల సహాయం తీసుకున్నారు. ఒప్పందం ఖరారైన తర్వాత, నిత్యానంద బృందం ప్రజల నుండి ఒప్పందంపై సంతకం చేయించుకుంది. అయితే, ఈ వార్త వెంటనే స్థానిక మీడియాకు లీక్ అయింది. మీడియాలో వార్తలు వచ్చిన తర్వాత, నిత్యానంద, అతని శిష్యులు స్థానిక జర్నలిస్టులను బెదిరించారని, అయతే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగినప్పుడు, నిత్యానంద ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేసిందని చెబుతున్నారు. 2019 నుండి భారతదేశం నుండి పరారీలో ఉన్నాడు.

అతనిపై అనేక తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దేశం విడిచి పారిపోయిన నిత్యానంద కైలాస అనే నకిలీ దేశాన్ని స్థాపించారు. దానికి సొంత కరెన్సీ, రాజ్యాంగం ఉందని చెప్పుకుంటున్నారు. 2010 సంవత్సరంలో, నిత్యానందకు సంబంధించిన ఒక అశ్లీల సీడీ బయటకు వచ్చింది. దాని కారణంగా అరెస్టు కూడా చేశారు పోలీసులు. 2012లో నిత్యానందపై అత్యాచారం కేసులు నమోదయ్యాయి. 2019లో, ఇద్దరు బాలికలను కిడ్నాప్ చేసి బందీగా ఉంచినందుకు నిత్యానందపై కేసు నమోదైంది. ఇక తర్వాత నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. నిత్యానంద దేశం విడిచి పారిపోవడం వల్ల అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు భారతీయ పోలీసులు.

## తెరపైకి మరో భార్య బాధితుడు

బెంగళూరు, మార్చి 26, చెన్నై టెక్ బిలియనీర్ ఇంటి వ్యవహారం రచ్చకెక్కింది. లక్ష కోట్ల కంపెనీలకు అధిపతి అయిన ప్రసన్న శంకర్ భార్య బాధితుడు అయ్యాడు. ఆయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ హెచ్ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ప్రసన్న శంకర్ నారాయణ ప్రస్తుతం తన భార్య దివ్య శశిధర్ తో విడాకుల వివాదంలో చిక్కుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేస్తారేమోనని భయపడి ప్రస్తుతం తాను పరారీలో ఉన్నానని ప్రసన్న శంకర్ నారాయణ స్వయంగా సోషల్ మీడియాలో పోస్టు చేశారు.. దీంతో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో పోలీసులు ఈ విషయంపై స్పందించారు.. తాము అరెస్టు చేయమని చెప్పడంతో ఈ వివాదానికి కాస్త బ్రేక్ పడినట్లయింది.. ఈ క్రమంలో ప్రసన్న శంకర్ పోలీసులపై కూడా పలు ఆరోపణలుచేశారు. హెచ్ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడిదారుడిగా ప్రసన్న శంకర్ నారాయణ వ్యవహరిస్తున్నారు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు.. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, అమె కుమారుడు అమెరికా పౌరులు. ఈ నేపథ్యంలో, భరణంగా నెలకు తొమ్మిది కోట్ల రూపాయలు చెల్లించాలని దివ్య డిమాండ్ చేయగా, దీనిపై చర్చలు జరుగుతున్నాయి. టెక్ వ్యవస్థాపకుడు ప్రసన్న శంకర్ సోషల్ మీడియాలో సంచలన ఆరోపణలు చేశారు. తన నుండి విడిపోయిన భార్య, చెన్నై పోలీసులు తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తిరుచ్చిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయిన శంకర్, సింగపూర్‌కు చెందిన క్రిప్టో సోషల్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు. తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న తర్వాత తనకు కష్టాలు ఎదురయ్యాయని ఆరోపించాడు. తన భార్య ద్రోహానికి ఆధారాలు దొరికిన తర్వాత, ఆమె విడాకుల కోసం భారీగా పరిహారాన్ని కోరిందని శంకర్ పేర్కొన్నాడు. చర్చలు నిలిచిపోయినప్పుడు, ఆమె తనపై గృహ హింస ఆరోపణలు చేస్తూ తప్పుడు పోలీసు ఫిర్యాదు దాఖలు చేసిందని ఆరోపించాడు. భారతదేశంలో కాకుండా అమెరికాలో విడాకుల కోసం దాఖలు చేయడం ద్వారా ఆమె ప్రయోజనం పొందడానికి ప్రయత్నించిందని, ఎందుకంటే భారతదేశంలో తాను విడాకులకు దరఖాస్తు చేసుకున్నానని కూడా అతను చెప్పాడు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, ఆమె కుమారుడు అమెరికా పౌరులు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం, అతను తన భార్యకు సుమారు రూ. 9 కోట్ల రూపాయలు, అలాగే నెలకు రూ. 4.3 లక్షలు చెల్లించాల్సి ఉంది, అదే సమయంలో వారి కొడుకు ఇద్దరి కస్టడీలో ఉండాలి. తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయమై గొడవలు జరిగాయని అంటున్నాడు ప్రసన్న. తన కుమారుడిని కిడ్నాప్ చేసినట్టు దివ్య ఫిర్యాదు చేసిందని, అంతర్జాతీయ పిల్లల అక్రమ రవాణాకు సంబంధించిన సెక్షన్లతో కేసు నమోదైందని తెలిపాడు. అమెరికా పోలీసులు, కోర్టు ఈ ఆరోపణలను విచారించి, అవి నిరాధారమైనవని తేల్చి తనకు అనుకూలంగా తీర్పునిచ్చాయన్నాడు. ఆ తర్వాత కూడా నేను దాడి చేసి అత్యాచారం చేసినట్టు, నగ్న వీడియోలు సర్క్యులేట్ చేస్తున్నట్టు దివ్య తనపై సింగపూర్ లో ఫిర్యాదు చేయగా, సింగపూర్ పోలీసులు తనకు క్లీన్ చిట్ ఇచ్చారని తెలిపాడు. అమెరికా కోర్టు ప్రసన్నకు ప్రతి వారాంతంలో కుమారుడితో గడిపేందుకు అనుమతినిచ్చింది. వారం క్రితం దివ్య తన కుమారుడితో అమెరికా నుంచి చెన్నైకి వచ్చింది. అమెరికా కోర్టు ఆదేశాల మేరకు, ప్రసన్న తన స్నేహితుడు గోకుల్ ద్వారా కుమారుడిని వీకెండ్ లో తీసుకువెళ్ళాడు. అయితే, దివ్య తన కుమారుడిని ప్రసన్న కిడ్నాప్ చేశాడని చెన్నై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే కుమారుడు తనతో సంతోషంగా ఆడుకుంటున్నాడని ప్రసన్న సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. దివ్య ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు, డబ్బుల కోసం డిమాండ్ చేశారని ప్రసన్న ఆరోపించారు. కొడుకును కిడ్నాప్ చేసినట్టు తన భార్య దివ్య ఫిర్యాదు చేయడంతో, ప్రస్తుతం తాను చెన్నై పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నానని. పోలీసులు ట్రాక్ చేస్తున్నారని ప్రసన్న శంకర్ వాపోయాడు. ప్రసన్న శంకర్ ఒక కామ పిశాచి అని దివ్య సంచలన ఆరోపణలు చేశారు. రహస్యంగా మహిళల వీడియోలు రికార్డు చేసేవాడని తెలిపారు. ఈ కారణంగానే అతడు సింగపూర్ లో అరెస్టయ్యాడని, ఆ తర్వాత విడుదలయ్యాడని చెబుతున్నారు. ఏది ఏమైనా వీరి వ్యవహారం ప్రస్తుతం రచ్చకెక్కింది. విడాకులకు దారి తీసిన పరిస్థితులను తన ఎక్స్ వేదికగా వెల్లడించాడు ప్రసన్న శంకర్ నారాయణ? తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని.. దీనిపై గొడవలు జరిగాయని తెలిపాడు.. తన భార్య తనపై అత్యాచారం, గృహ హింస, అపహరణ ఆరోపణలు చేసిందని.. పోలీసులలోని తన సంబంధాలను ఉపయోగించుకుని నిరాధారమైన ఆరోపణలతో తనను హింసించిందని ప్రసన్న శంకర్ ఆరోపించారు.

## ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్...

హైదరాబాద్, మార్చి 26,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ గురించి కొంతకాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరైన ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరిగాయి. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎవరికి కట్టబెట్టాలనే దానిపైనా అధిష్ఠానం ఓ అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. కొత్త మంత్రివర్గంలో రెండు బీసీ, ఒక రెడ్డి, ఒక ముస్లిం, ఒక ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తుండగా, ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పేరు ప్రముఖంగా ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ మీర్ అమీర్ అలీఖాన్‌కు అవకాశం ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు కూడా చర్చలో ఉంది. అయితే, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఊహాగానాలు సాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావును తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. వరుస వివాదాల్లో చిక్కుకున్న కొండా సురేఖ పదవి కోల్పోతారనే చర్చ పార్టీ వర్గాల్లోనూ జరుగుతోంది. కొత్త మంత్రివర్గ జాబితా మరో రెండు రోజుల్లో బయటపడే అవకాశం ఉంది. ఈ విస్తరణతో రేవంత్ రెడ్డి టీమ్‌లో కొత్త ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశిస్తున్నాయి.

నలుగురికి అవకాశం

తెలంగాణలో కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఈమేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక చొరవ చూపుతోంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్, కేసీ వేణుగోపాల్‌లతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో క్యాబినెట్‌లో నలుగురు కొత్త మంత్రులను చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం ఉందని తెలుస్తోంది.

## హీటెక్కుతున్న పాలిటిక్స్...

హైదరాబాద్, మార్చి 26, తెలంగాణలో అటు బీఆర్ఎస్ ఇటు బీజేపీ మధ్యలో కాంగ్రెస్ ఇలా ప్రధాన పార్టీలు ప్రత్యర్థి పార్టీల నేతలపై వరుస ఫిర్యాదులు చేస్తుండటంతో రాజకీయ వేడి మరింత పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు బీజేపీ నేతలు.. తప్పుడు పోస్టులతో ప్రజలను బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులు తప్పుదోవ పట్టిస్తున్నారని.. వారి పోస్టులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది బీజేపీ. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీల మధ్య వివాదం తీవ్రమైంది. ఈ వ్యాఖ్యలపై మండిపడుతున్న బీఆర్ఎస్ నాయకులు.. కేసీఆర్‌పై బండి సంజయ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారని ఓయూ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ స్థాయి మరచి అసత్య ఆరోణలు చేస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్. దొంగ నోట్ల ప్రెస్‌పై గతంలోనూ కేసీఆర్‌పై ఆరోపణలున్నాయని తాజాగా బండి సంజయ్ వ్యాఖ్యలను మరోసారి సమర్థించారు బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు.. అంతకుముందు కేసీఆర్ పై గవర్నర్‌కు గజ్వేల్ కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు .. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకావడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిర్యాదులతో తెలంగాణ పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి.. మొత్తానికి పార్టీల ఫిర్యాదుల పరంపరకు ఎప్పుడు బ్రేక్ పడుతుందో తెలియాలంటే.. వేచి చూడాల్సిందే అంటున్నాయి పొలిటికల్ వర్గాలు..

## రోడ్డు ప్రమాదంలో 13 మందికి తీవ్ర గాయాలు

యాదాద్రి,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది బుధవారం తెల్లవారుజామున విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న భారీ కంటైనర్ ను వెనుక నుండి ఆరంజ్ ట్రావెల్ , సాయి కృష్ణ ట్రావెల్స్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో 13 మందికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా వుంది. క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రి తరలించారు. .. అరెంజ్ ట్రావెల్ బస్సు డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కు పోవడం తో క్రేన్ సహాయం తో బయటకు తీసారు. ఘటనతో జాతీయ రహదారి పై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. సంఘటన స్థలానికి ఏసీబీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి చేరుకొని సుమారు రెండు గంటల పాటు శ్రమించి వాహనాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేసారు. సిన పోలీసులు.....

## ఆరు పథకాల అమలు కాలేదని బీజేపీ నిరసన

యాదాద్రి,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు పథకాలు అమలుపరచలేదని పెద్ద ఎత్తున మహిళల నుండి దరఖాస్తులను సేకరిస్తున్న బిజెపి శ్రేణులు ఈ కార్యక్రమంలో మునుగోడు బిజెపి కన్వీనర్ దూడలబిక్షం, శాగ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తరువాత బీజేపీ నాయకులు మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ఆరు పథకాలు అమలు పరచాలని మరియు ఆసరా పింఛన్లు 4000 రూపాయలు మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతున్న అమలుపరచలేదని దానికి నిరసనగా మునుగోడు నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో దరఖాస్తుల స్వీకరిస్తున్నాం ఈ కార్యక్రమానికి మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుంది... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుపరిచే వరకు బిజెపి పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు.....

## అప్పులు ఉన్నా ఐటీ రీవి

### తెలంగాణపై లోకసభలో కేంద్రమంత్రి

హైదరాబాద్, మార్చి 26, తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల పథంలో ఉన్నప్పటికీ, దాని అప్పుల భారం గురించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో కీలక వివరాలను వెల్లడించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రకారం, తెలంగాణ రాష్ట్ర అప్పు ప్రస్తుతం రూ. 4,42,298 కోట్లుగా ఉంది. ఈ మొత్తంతో దేశంలోని రాష్ట్రాల అప్పుల జాబితాలో తెలంగాణ 24వ స్థానంలో నిలిచింది. ఈ అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చినప్పటికీ, అదే సమయంలో రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. గత ఆరు సంవత్సరాల్లో 10,189 ఐఖీ కంపెనీలు ప్రారంభమవ్వడం దీనికి నిదర్శనం. కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ కంపెనీలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చాయి. గత ఐదేళ్లలో ఈ సంస్థల ద్వారా రూ. 14,865 కోట్ల టర్నోవర్ సాధించడం గమనార్హం. అయితే, అదే కాలంలో 3,369 ఎ సంస్థలు మూతపడటం కూడా ఆందోళనకర విషయం. ఈ గణాంకాలు తెలంగాణలో ఎ రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, దాన్ని నిలబెట్టుకోవడంలో సవాళ్లు ఉన్నాయని సూచిస్తున్నాయి. రాష్ట్రంలో అప్పులు పెరగడానికి వివిధ కారణాలు ఉండవచ్చు. మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర ఖర్చులు ఇందులో భాగంగా ఉంటాయి. అయినప్పటికీ, ఎ రంగం ద్వారా వచ్చే ఆదాయం ఈ అప్పుల భారాన్ని తగ్గించే దిశగా ఒక అవకాశంగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌ను ఎ హబ్‌గా మార్చడంలో సాధించిన విజయం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే, సంస్థలు మూతపడకుండా నిరంతరం వృద్ధిని కొనసాగించేందుకు వ్యూహాత్మక చర్యలు అవసరం. మొత్తంగా, తెలంగాణ ఆర్థిక స్థితి ఒక వైపు అప్పుల భారంతో కొనసాగుతుం డగా, మరోవైపు ఎ రంగంలో అవకాశాలతో సమతుల్యం పాటిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను సమర్థవంతంగా నిర్వహించగలిగితే, భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# బీసీ ఉచ్చులో బీజేపీ

హైదరాబాద్, మార్చి 26,) బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది. దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు.

## వైరల్ అవుతున్న కోమటిరెడ్డి కామెంట్స్



హైదరాబాద్, మార్చి 26, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనను మించిన నేత లేరన్న భావనలో ఉన్నట్లుంది. మంత్రి వర్గ విస్తరణపై కోమటిరెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ లో కాక రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి వస్తుందని అనుకుంటున్నానని అనడం వరకూ ఓకే కానీ, సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని కోరడంలో ఆంతర్యమేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంటు నియోజవర్గంలో జరిగిన ఎన్నికలు జరిగితే తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించానని తలిపారు. అదే సమయంలో ప్రజల పక్షాన తాను నిలబడతానని అన్న కోమటిరెడ్డి తనకు హోంశాఖ అంటే ఇష్టమంటూ మనసులో మాటను బయటపెట్టారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ నాయకత్వంపై అలిగి బీజేపీలోకి వెళ్లిన కోమటిరెడ్డి తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసి ఎందుకు ఓటమి పాలయ్యారంటూ ప్రశ్నిస్తున్నారు. అంత కెపాసిటీ ఉంటే నాడు ఉప ఎన్నికల్లోనూ గెలిచేవారివిగా అంటూ కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. తనకు తాను తోపు అని ఊహించుకుంటే సరిపోదని, ప్రజలు ఆదరిస్తేనే ఎవరైనా ఎమ్మెల్యే అవుతారని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వం పై అలిగి బీజేపీ లోకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తర్వాత ఎందుకు మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చారని నిలదీస్తున్నారు. డబ్బు ఉంటేనే సరిపోతుందా? అని ఫైర్ అవుతున్నారు.. మీ సోదరుడు లాగా పార్టీని నమ్ముకుని ఉండకుండా ఎందుకు పార్టీని మార్చాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. కోమటిరెడ్డి కుటుంబానికి రెండు మంత్రిపదవులు ఇవ్వడమేంటని కూడా కాంగ్రెస్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. పార్టీలు తమ ప్రయోజనాల కోసం మారేవారికి మంత్రి పదవులు ఇవ్వకూడదని కొందరు ఇప్పటికే పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు పంపినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఆ పార్టీ నీడలోనే కష్టాలు పాలయిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇస్తే బాగుంటుందని, అంతే తప్ప ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారంటూ మంత్రి పదవులు అప్పజెపితే ఫిరాయింపులకు అధినాయకత్వమే ప్రోత్సహించినట్లవుతుందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గడ్డం వివేక్ కు కూడా ఇదే విధానం వర్తిస్తుందని, కాంగ్రెస్ ను నమ్ముకున్న వారికే మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో డిమాండ్ ఊపందుకుంది.

## ఆ ముగ్గురిలో ఎవరు..?

హైదరాబాద్, మార్చి 26, తెలంగాణ బీజేపీకి రేపో, మాపో కొత్త చీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎంపిక ఇప్పటికే తుది దశకు చేరుకుంది. పార్టీ చీఫ్ పేరును ప్రకటించడానికి బీజేపీ హైకమాండ్ సిద్ధమైంది. చీఫ్ పేరుపై జాతీయ నాయకత్వం ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రోజు రోజుకీ బీజేపీ బలపడుతుండడంతో ఆ పార్టీ హైమాండ్ తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడిని ఆచితూచి ఎంపికచేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసేందకు కావల్సిన లక్షణాలు, అందరినీ కలుపుకుని ముందుకెళ్లడం, అన్ని ప్రాంతాలకు సుపరిచితుడై, స్థాయి, హోదా ఉన్న నాయకుడిని స్టేట్ చీఫ్ గా ఎంపిక చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడి పేరు కోసం రాష్ట్రానికి చెందిన కీలక నేతలైన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్‌లతో చర్చించి.. నామినేషనల్ వేయించాల్సిందిగా పార్టీ అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం.కేంద్ర మంత్రి శోభకారంద్లాజేను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు, సంస్థాగత ఎన్నికలకు ఇంఛార్జిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ కు చేరుకుని హైకమాండ్ సూచించిన నాయకుడి నుంచి నామినేషన్ స్వీకరించనున్నారు. ఒక్కటే నామినేషన్ దాఖలు చేసి అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎంపిక చేసి మోదీ నాయకత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఇప్పటికే ఇదంతా పార్టీ అధిష్టానం చూసుకుంటుందని రాష్ట్ర బీజపీ కీలక నేతలు చెబుతున్నారు.అయితే బీజేపీ పార్టీ రాష్ట్రంలో రోజురోజుకీ బలపడుతుండడంతో పార్టీ కొత్త చీఫ్ గా ఎవరు ఎంపిక అయితారో అని సొంత పార్టీ నాయకులు, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడి ఎంపిక ఉత్కంఠను రేపుతోంది. మామూలుగా చీఫ్ రేసులో ఎంపీలు ముందుంటారు. ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన ఎంపీలు అందరూ తమకంటే తమకు పార్టీ చీఫ్ పోస్టు కావాలని ఆశతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అధ్యక్ష ఎన్నిక తర్వాత కేంద్ర కేబినెట్ లోకి మరొకరికి ఛాన్స్ ఉందని సమాచారం.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు టీబీజేపీ చీఫ్ రేసులో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ ఇప్పటికే పలు మార్లు క్లారిటీ ఇచ్చేశారు. టీబీజేపీ చీఫ్ కు సంబంధించి జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతున్నారు. ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ జరిగితే.. రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుని మంచి రాజకీయ బలాన్ని పెంచుకుంటుంది. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడాలని కసరత్తు చేస్తోంది. అయితే కొత్త చీఫ్ ఎవరు అయితారు.. పార్టీలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటాయా.. అనేది కూడా హాట్ టాపిక్ గా మారింది.టీబీజేపీ కొత్త చీఫ్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు కూడా షార్ట్ లిస్ట్ అయినట్టు టాక్ వినిపిస్తోంది. మరి టీబీజేపీ చీఫ్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.

## అధికారుల అత్యుత్సాహం

అదిలాబాద్, మార్చి 26, మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డులో నివాసముంటున్న ఓ దళిత కుటుంబంపై శనివారం సాయంత్రం మున్సిపల్ అధికారులు, సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ఇంటి పన్ను కట్టలేదని కుటుంబాన్ని బయటకు రమ్మని, మహిళ అని కూడా చూడకుండా వారి కోడలు పిల్లలను లోపల ఉండగానే దౌర్జన్యంగా గేటుకు తాళం వేసినట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులు గడువు ఇవ్వాలని కోరిన మాట వినలేదని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్నామని చెప్పినా పట్టించుకోకుండా నానా హంగామా చేసి పరువు తీశారని వాపోయారు. దళితులమనే చిన్న చూపుతోనే మున్సిపల్ అధికార యంత్రాంగం హేళన చేసి పరువు తీశారని, మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి తమను మనస్తాపానికి గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.ట్యాక్స్ కట్టలేదని చెప్పడానికి ఇద్దరు, ముగ్గురు వచ్చినా సరిపోతుంది కదా చాలా మంది ఎందుకు వచ్చారని అడగటంతో ఇంటి వద్ద గొడవ జరిగింది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడకూడదని, నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలని బాధిత కుటుంబం కోరింది. పైసలు కట్టకపోతే రౌడీయిజం చేయడానికి వచ్చారా అని స్థానికులు మంచిర్యాల మున్సిపల్ అధికారులు, సిబ్బందిని నిలదీశారు. బకాయి ఉంటే ప్రశ్నించండి, నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలి కానీ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం ఏంటని నిలదీశారు. ప్రజల్ని కొట్టి, వారి మీద దాడిచేసి డబ్బులు వసూలు చేయడానికి రావడం ఏంటని ప్రశ్నించారు.మీరు అధికారుల్లాగ ప్రవర్తించండి, రౌడీలు, గూండాల మాదిరగా అంత మంది రావడం ఏంటి, వచ్చి సామాన్యులపై రౌడీయిజం సరికాదని స్థానికులు అన్నారు. పర్మిషన్ ఉంటే మాత్రం ఐడీ కార్డులు వేసుకుని చాలా మంది ఒక్క ఇంటి మీదకు వచ్చి గుండాయిజం చేసి, వారి ఇంటి గేటుకు తాళం వేయడం సరికాదంటూ అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. బిల్లులు చెల్లించకపోయినా, ట్యాక్స్ కట్టకపోయినా ప్రజలకు దాని వల్ల ఏం నష్టం జరుగుతంది, ఏ ప్రయోజనాలు కోల్పోతారో చెప్పాలి కానీ దౌర్జన్యం సరికాదని అధికారులకు హితవు పలికారు. మంచిర్యాలలో జరిగిన ఘటన జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది'మేం దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్లం. మున్సిపల్ అధికారులు 15 నుంచి 20 మంది వరకు మా ఇంటి మీదకు వచ్చారు. మున్సిపల్ టాక్స్ కట్టలేదు. మీ టైం అయిపోయింది అన్నారు. మాకు ఒక్కరోజు టైం ఇవ్వండి సార్ అని అడిగాం. కోడలు, పిల్లలు లోపలు ఉన్నారు. అనారోగ్యం వల్ల పైసలు కట్టలేకపోతున్నాం. కొంచెం టైం ఇస్తే బకాయి పైసలు కట్టే?స్తం సార్ అంటే వినలేదు. బతిమిలాడినా వినకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది మా గేటుకు తాళం వేశారు. పక్కింటి వాళ్లు మా బాధలేక సాయం చేయడానికి వచ్చారు. దళితులం అయినందుకే మా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని' గుర్రంస్వామి కోరారు

## ఫిర్యాదుదారుడే నిందితుడు

సికింద్రాబాద్,సుడో పోలీస్ కేసును 30 గంటల్లోనే సికింద్రాబాద్ బోయిన్ పల్లి పోలీసులు ఛేదించారు..ఫిర్యాదు దారుడే అసలు నిందితుడని తెల్చడంతో పాటు సహకరించిన అతడి స్నేహితుడ్ని కూడా కటకటాల వెనక్కు నెట్టారు. 5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.గ్లొబల్ కంపేనీ లో ఉద్యోగం చెస్తున్న అరుణ్ కుమర్ కు కంపేనీ డబ్బును కాజేయలని దుర్బుద్ధి పుట్టింది. మరో బ్రాంచిలో డబ్బులు డెలివరీ ఇచ్చే సమయంలో పోలీసులు తనిఖీ పేరుతో ఆపి బ్యాగు తీసుకోని వెళ్ళిపోయరంటూ కట్టుకథ అల్లి బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. దీంతో సుడో పోలీస్ గా అనుమనించిన పోలీసులు దర్యాప్తు జరపగా. సీసీ కెమెరాల్లో ఎటువంటి అనవాళ్ళు లభించకపోవడంతో..అతని మోబైల్ ను పరిశీలించిన అందులో కూడ ఎటువంటి అనుమానం కలగకుండా కాల్ డేటా ను డిలీట్ చేశాడు. దీంతో కాల్ లిస్ట్ తెప్పించి పరిశీలించిన పోలీసులు. సంఘటనకు ముందు అతని మిత్రుడు సమరేంద్ర తో మాట్లాడినట్టు గుర్తించి..అతని ఇంటికి వెళ్ళి తనిఖీ చేయగా..ఐదు లక్షలు లభ్యమయ్యాయి..దీంతో సూత్రదారి అరుణ్ తో పాటు తన ఇంట్లో స్వాహా నగదును దాచుకున్న సమరేంద్ర ను ఆరెస్ట్ చేసి ఐదు లక్షలు నగదు పోలీసులు స్వాధీనం చెసుకొని ఇద్దరిని రిమాండ్ కు తరలించారు.

## కాంగ్రెస్ వైపే..కేసీఆర్...?



హైదరాబాద్, మార్చి 26, సీఆర్ ఎప్పుడూ లేనిది ఇటీవల చంద్రబాబు గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. ఆయన ఎన్డీఏ కూటమిగా తెలంగాణలో అడుగుపెడుతున్నారని కూడా ఆరోపిస్తున్నారు. తాను ఒంటరిగానే పోటీ చేస్తానని.. అధికారంలోకి వస్తానని చెబుతున్నారు. అసలు చంద్రబాబు పొత్తులతో పోల్చుకోవాల్సిన అవసరం కేసీఆర్ కు లేదు. కానీ రాజకీయ నాయకుల మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఆలోచిస్తే.. కేసీఆర్ మాటల్లో లోతైన అర్థం ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని చెన్నైలో నిర్వహించిన సమావేశం తెలంగాణ రాజకీయాల్లో మార్పులు తీసుకువచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇండియా కూటమిలో కీలకమైన పార్టీ డీఎంకే. ఆ పార్టీ ఓ విధానం తీసుకుని సమావేశం ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ కూటమిలోని పార్టీ కాబట్టి కాంగ్రెస్ సీఎం హాజరయ్యారు. కేటీఆర్ కూడా డీఎంకే నేతలు వచ్చి పిలిచినప్పుడే వస్తానని చెప్పారు. ఆ ప్రకారం హాజరయ్యారు. ఈ సమావేశం ఎజెండా బీజేపీని టార్గెట్ చేయడం . అదే జరిగింది బీజేపీ దక్షిణాదికి అన్యాయంచేస్తోందని అందరూ వాదించారు. ఈ వాయిస్ వినిపించిన వారిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా ఉన్నాయిచెన్నై సమావేశం తర్వాత తెలంగాణ సమీకరణాలు మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే వారిలో రేవంత్, కేటీఆర్ ఉంటారు. అదే ఫార్ములా తెలంగాణకు అన్వయించేందుకు ఓ అవకాశం ఏర్పడినట్లే . ఇప్పటికిప్పుడు కాకపోయినా భవిష్యత్ రాజకీయాలకు ఇదో పునాది అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నారు. బీజేపీతో పొత్తు కోసం గతంలో బీఆర్ఎస్ ప్రయత్నించిందని స్వయంగా మోదీ చెప్పారు. తాను అవసరం లేదని చెప్పానన్నారు. భవిష్యత్ లోనూ బీఆర్ఎస్ తో పొత్తులు ఉండబోవని చెప్పారు. ఏపీ తరహాలో తెలంగాణలో కూడా ఎన్డీఏ ఉంటుందన్న ప్రచారం ఇటీవలి కాలంలో ఊపందుకుంది. టీడీపీ, బీజేపీ తెలంగాణలో కలుస్తాయని అంటున్నారు. దక్షిణ తెలంగాణలో పట్టు సాధించాలంటే.. టీడీపీ, జనసేనతో కలవడం మంచిదని బీజేపీ హైకమాండ్ అనుకుంటోందని చెబుతున్నారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తే అటు ఉత్తర తెలంగాణలో.. ఇటు దక్షిణ తెలంగాణలోనూ పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వస్తాయన్న ఆందోళన ఉంది. బీజేపీ కలుపుకునే అవకాశం లేదు కాబట్టి మెల్లగా కాంగ్రెస్ వైపు వెళ్లే ప్రయత్నంలో ఓ అడుగు చెన్నైలో పడిందన్న అభిప్రాయం వినిపిస్తోంది ముందు ముందు జరగబోయే పరిణామాలు తదుపరి రాజకీయ దశా, దిశను మార్చే అవకాశం ఉంది

## మహిళా రైతులకు డ్రోన్లు...



వరంగల్, మార్చి 26, వసాయ రంగంలోనూ యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడంతో కూలీల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో.. విత్తు నాటే సమయం నుంచి పంట ఇంటికొచ్చే సమయం వరకు పలు సందర్భాల్లో వివిధ రకాల యంత్రాలను రైతులు వినియోగిస్తున్నారు. దీంతో రైతులకు అవసరమైన యంత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంను రేవంత్ సర్కార్ మళ్లీ అమలు చేసేందుకు నిర్ణయించింది. అయితే, ఈసారి మహిళలకే వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణ ప్రభుత్వం మహిళా రైతులకు శుభవార్త చెప్పింది. వ్యవసాయ యాంత్రీకరణలో తొలిసారిగా మహిళా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. 2018లో అప్పటి ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు యాంత్రీకరణ పనిముట్లను అందజేసే కార్యక్రమాన్ని నిలిపివేసింది. గతంలో ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, ఇతరులకు 50శాతం సబ్సిడీ ఉండేది. ప్రస్తుతం అందరికీ 50శాతం సబ్సిడీతో ఈ యాంత్రీకరణ పరికరాలను అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వ్యవసాయ యాంత్రీకరణలో తొలిసారిగా మహిళా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10,812 యూనిట్లు అందజేసేందుకు జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు మార్గదర్శకాలతో కూడిన ఆదేశాలు జారీ చేసింది.

## కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి అధ్యక్షతన జరిగిన ఎన్డీయే ఎంపిల సమావేశానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరు

ఢిల్లీ,కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అధ్యక్షతన జరిగిన ఎన్డీయే ఎంపిల సమావేశంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎన్డీయే కూటమిలోని పార్లమెంట్ సభ్యుల నియోజకవర్గాల సమస్యలు, కేంద్ర పథకాల అమలు, నిధుల అవసరాల గురించి తెలుసుకునేందుకు కేంద్రమంత్రులకు కొంతమంది ఎంపిలను గ్రూపులుగా అప్పగించి ప్రతి మూడు నెలలకొకసారి సమావేశం కావాలని ఆదేశించింది. కేంద్రమంత్రి హార్టీప్ సింగ్ కి అధ్యక్షతన వున్న ఎన్డీయే ఎంపిల గ్రూపులో ఎపికి చెందిన కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి బస్తిపాటి నాగరాజు పంచలింగాల వున్నారు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అధ్యక్షతన మంగళవారం రాత్రి ఢిల్లీలోని ఆయన నివాసంలో పలువురు ఎన్డీయే ఎంపిలతో డిన్నర్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ తో ఆంధ్రప్రదేశ్ కి ఏరోస్పేస్, డిఫెన్స్ పారిశ్రామిక రంగాలు వచ్చే విధంగా సహకరించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి కి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి గురించి వివరించారు.

# గుంటూరు...తర్వాత నెల్లూరు లీడర్స్

గుంటూరు, మార్చి 26, వైసీపీ నేతలపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంపై జరిగిన అక్రమాలను బయటకు తీస్తూ ముఖ్యనేతలపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. తొలుత రేషన్ బియ్యం కేసులో మచిలీపట్నానికి చెందిన పేర్ని నానితో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన న్యాయస్థానానికి వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. రేషన్ గోదాములో బియ్యం మాయమయిన ఘటనలో పేర్ని నాని కోటిన్నరకు పైగా ప్రభుత్వానికి చెల్లించడంతో పాటు ఆయన కూడా నిందితుడిగా ఉన్నారు. పేర్ని నాని మచిలీపట్నంలోని తన రైస్ మిల్లులో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదు చేసింది.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారన్న కారణంగా ఆయనను అరెస్ట్ చేశారు. దాదాపు నెలరోజులకు పైగానే ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వరసగా కేసులు నమోదు అవుతుండటంతో వంశీ ఇప్పట్లో బెయిల్ పై బయటకు వస్తారన్న నమ్మకం కూడా లేదు. అంతకు ముందు బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను కూడా పలు కేసుల్లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయితే నందిగం సురేష్ మాత్రం కొద్ది రోజుల క్రితం జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చారు ఇక గత ప్రభుత్వ హయాంలో ఫిలిం ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్న పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసిన పోలీసులు పోసానిని గత నెల 21వ తేదీన అరెస్ట్ చేశారు. పోసానిపై పదిహేడు కేసులు నమోదయ్యాయి. కొన్నింటిలో ముందస్తు బెయిల్, మరికొన్నింటిలో షరతులతో కూడిన బెయిల్ తీసుకుని పోసాని రెండు రోజుల క్రితమే జైలు నుంచి బయటకు వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయనపై నమోదయిన కేసులు ఇప్పుడు కోర్టుల్లో నడుస్తున్నాయి. ఇక మాజీ మంత్రి విడదల రజనీపై కూడా తాజాగా ఏసీబీ కేసు నమోదయింది. ఆమె స్టోన్ క్రషర్ యజమాని నుంచి 2.26 కోట్ల రూపాయలు వసూలు చేశారంటూ ఫిర్యాదు అందడంతో రజనీతో పాటు మరికొందరిపై కేసు నమోదయింది. ఎప్పుడైనా విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. కోట్ల విలువైన క్వార్జ్ దోపిడీ చేశారని ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో లీజు సమయం ముగిసినా క్వార్జ్ తరలించారని ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదయింది. గనుల శాఖ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసులో ఏ4గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి 120బీ, 447, 427, 379, 220, 506, 129తో పాటు ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇక నెల్లూరు నుంచి చిత్తూరు వెళ్లడమే తరువాయి అంటున్నారు. అక్కడ ఇప్పటికే కీలక నేతలపై మద్యంతోపాటు పలు కేసులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద వరస కేసులతో వైసీపీ నేతల్లో దడ మొదలయిందనే చెప్పాలి. ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారన్న ఉత్కంఠ నెలకొంది.

# నాగబాబు పదవికి బ్రేక్....

విజయవాడ మార్చి 26,జనసేన నేత నాగబాబు మంత్రిపదవికి బ్రేకులు పడినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కొద్దికాలం క్రితం పార్టీ పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. ఉగాది రోజున ఆయన మంత్రివర్గంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్న వార్తలు కూడా వచ్చాయి. కానీ అలాంటి వాతావరణం కనిపించకపోవడం ఇప్పుడు పార్టీలోనూ, జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది. ఉగాదికి ఇంకా వారం రోజులు కూడా సమయం లేదు. దీనికి సంబందించిన అప్ డేట్ ఇంత వరకూ రాకపోవడంతో కొంత జనసైనికుల్లో ఆందోళన నెలకొంది. దీనిపై అధికారిక పర్యటన ఇటీవల కాలంలో కూడా రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. నాగబాబును తొలుత రాజ్యసభకు ఎంపిక చేయాలని భావించినా ఆ ఆలోచనను మానుకుని మంత్రివర్గంలోకి తీసుకుందామని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. తన సోదరుడు పార్టీకోసం పడిన కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలన్నది ఆయన నిర్ణయం. ఇందులో కుటుంబం, వారసత్వం, కులం వంటివి లేవని, కేవలం పనిచేసిన వారందరికీ వరసగా ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ వస్తున్నారు. కానీ పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ వేడుకల తర్వాత కొంత మారినట్లు కనిపిస్తుంది. ఇద్దరం మంత్రివర్గంలో ఉండే కంటే నాగబాబుకు పార్టీ బాధ్యతలను అప్పగించి జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. . తనకు తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో పార్టీపై ఫోకస్ పెట్టాలంటే నాగబాబు మంత్రిపదవిలో కంటే పార్టీలో కీలకంగా ఉంటేనే మంచిదన్న భావనలో పవన్ కల్యాణ్ ఉన్నారని చెబుతున్నారు. అందుకే నాగబాబుకు ఈ విషయం చెప్పినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. జిల్లాలు తిరుగుతూ పార్టీని బలోపేతం చేయాలని నాగబాబుకు పవన్ కల్యాణ్ సూచించినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లో ఒకటే ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అందులోనూ నాగబాబు చేరిపోతే ఇక పార్టీని పట్టించుకునే వారు లేరు. నాదెండ్ల కూడా కేబినెట్ లో ఉండటం కూడా ఇందుకు కారణం. మరొకవైపు ఉగాది రోజున చంద్రబాబు ప్రతిష్టాత్మకైన పీ4 పథకం ప్రారంభించేందుకు అట్టహాసంగా పనులు మొదలు పెట్టడంతో ఇక నాగబాబుకు అమాత్య పదవి లేనట్లేనన్న కామెంట్స్ మాత్రం ఎక్కువగా వినిపిస్తున్నాయి.

జనసైనికుల్లో నిరాశలు

కూటమి ప్రభుత్వ హయాంలో జనసైనికులు అవమానాలు ఎదుర్కొంటున్నారా..?

పార్టీకోసం పనిచేస్తున్న నిఖార్సయిన కార్యకర్తల్ని జనసేన పట్టించుకోవడంలేదా..?

అధినేత సైలెంట్ గా ఉండటాన్ని జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారా..?

ప్రస్తుతం సోషల్ మీడియాలో జనసైనికుల ట్వీట్లు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తోంది. తాజాగా సాయిబాబా అనే జనసైనికుడి ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన ఓ లేఖ వైరల్ గా మారింది. జనసేన అధినేత పవన్



కల్యాణ్ ని ఉద్దేశించి సాయిబాబా లేఖ రాశారు. తనలాగే పార్టీలో చాలామంది కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని సాయిబాబా వివరించారు. మరి ట్విట్టర్లో జనసైనికుడి ఆవేదన జనసేనాని వరకు చేరుతుందో లేదో చూడాలి.అన్న ఎంతో బాధ తో జనసేన పార్టీ పట్ల ప్రేమ తో నా చివరి ప్రయత్నం గా నేను చెప్పాలి అనుకున్నది ఈ లెటర్ లో రాసాను అది మీరు చదివి తగు చెర్యలు చెపడతారు అని ఆశిస్తున్నాను ????.

బరువెక్కిన గుండెలతో పార్టీ కి మరియు ఈ ట్విట్టర్ కి స్వస్తి ????

ఎవర్ని అయినా నా ఈ ప్రయాణం లో బాధించి?

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి అంటే ఇక్కడ టీడీపీ, జనసేన, బీజేపీ అని చెప్పుకోవాలి. కానీ క్షేత్ర స్థాయిలో కూటమి అంటే టీడీపీ ప్రభుత్వం మాత్రమే అనే అర్థం ఉందని ముఖ్యంగా జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు జనసేన అధికార పార్టీనా, ప్రతిపక్షమా అనేది అర్థం కావడంలేదని అంటున్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించామని, ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి వచ్చాక కూడా జనసైనికుల తలరాత మారలేదని వారు ఆరోపిస్తున్నారు.అసలు జనసేన ఎదుగుదలను పవన్ కల్యాణ్ పట్టించుకుంటున్నారో లేదో అనే అనుమానం వస్తోందని తన లేఖలో ప్రస్తావించారు సాయిబాబా అనే జనసైనికుడు. ఇటీవల తిరువూరు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ ను వివరణ కోరుతూ జనసేన ఒక బహిరంగ నోటీసు ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో తనకు ప్రాణహాని ఉందని మీడియాతో చెప్పినందుకు వివరణ కోరింది. అలాంటి వ్యవహారం ఏదైనా ఉంటే ముందు పార్టీ దృష్టికి తీసుకురావాలి కానీ, మీడియాకెక్కడం మంచిది కాదని సూచించారు నేతలు. అదే సమయంలో 48 గంటల్లోగా ఎక్స్ ప్లెనేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆదేశాలను కూడా సాయిబాబా పరోక్షంగా తన లేఖలో ప్రస్తావించారు. అసలు జరిగిందేంటో తెలుసుకోవాలనే ఆలోచన ఉంటే.. సదరు తిరువూరు ఇన్ చార్జ్ ని పిలిపించి మాట్లాడేవారని, కానీ బహిరంగంగా నోటీసులివ్వడం ద్వారా ఆయన్ని చులకన చేశారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా జనసేన కార్యకర్తల అరెస్ట్ లు ఆగలేదని, అయినా కూడా పార్టీ పట్టించుకోవడంలేదని అంటున్నారు సాయిబాబా. ప్రభుత్వం కేసులు పెట్టినా తమకు పెద్దగా బాధలేదని, అయితే పార్టీ ఆఫీస్ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అని అన్నారు. వైసీపీ వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా జనసేన పార్టీ అధికారికంగా ఖండించడం లేదని ఆయన వాపోయారు. అదే సమయంలో కొంతమంది టీడీపీ వాళ్లు కూడా వైసీపీ వారితో చేరి పవన్ కల్యాణ్ పై లేనిపోని ఫేక్ ప్రచారం చేస్తున్నారని అన్నారాయన. తాను జనసేనకు, ట్విట్టర్ కి కూడా గుడ్ బై చెప్పేస్తున్నాని అన్నారు సాయిబాబా.పార్టీని కార్యకర్తలు పట్టించుకున్నంతగా, పార్టీ కార్యకర్తల్ని పట్టించుకోవట్లేదని తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు సాయిబాబా. పార్టీ బాగుంటే సరిపోదని, పార్టీలోని కార్యకర్తలు కూడా బాగుండాలని ఆయన సూచించారు. ఇన్నాళ్లూ పార్టీకోసం సిన్సియర్ గా కష్టపడ్డామని, ఆత్మాభిమానం చంపుకొని ఉండాలంటే తమ వల్ల కావడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కసారయినా పవన్ కల్యాణ్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు. ఇకనైనా ఆ పని చేయాలని, వారిలోని అసంతృప్తి ఏంటో తెలుసుకోవాలని సూచించారు.సాయిబాబా అనే ట్విట్టర్ అకౌంట్ నుంచి పోస్ట్ అయిన ఈ లెటర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలామంది ఈ లెటర్ పై సానుకూలంగా స్పందిస్తున్నారు. జనసేనలో ప్రస్తుతం ఇదే పరిస్థితి ఉందని, అధిష్టానం కాస్త దృష్టిపెట్టాలని వారు సూచిస్తున్నారు.

# అనంతలో అద్భుతం

అనంతపురం, మార్చి 26, గ్రామాల్లో తరచుగా వింతలు జరుగుతుంటాయి. కలలోకి దేవతలు వచ్చారని, ఫలానా పని చేయాలని కొందరు చెప్తూ ఉంటారు. కొన్నిసార్లు వాళ్లు చెప్పినట్లు చేస్తే ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తాయి. తాజాగా ఏపీలో ఇలాంటి ఘటనే జరిగింది. ఓ యువకుడి కలలోకి అమ్మవారు వచ్చి.. ఫలానా చోట తవ్వితే తన విగ్రహం బయటపడుతుందని చెప్పిందట. గ్రామస్తులంతా కలిసి అమ్మవారు చెప్పిన చోటుకు వెళ్లి గునపాలతో తవ్వారు. ఆశ్చర్యకరంగా అమ్మవారి విగ్రహం బయటపడింది. దీంతో గ్రామస్తులంతా ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేయడం మొదలు పెట్టారు. ఇంతకీ అసలు ఏం జరిగిందటే..అనంతపురానికి చెందిన అంజి అనే యువకుడు గత కొద్ది రోజులుగా అమ్మవారు ఒంటి మీదికి వచ్చిందంటూ పూనకంతో ఊగిపోతున్నాడు. అంతేకాదు, గంగమ్మ అమ్మవారు తన కలలోకి వచ్చిందని చెప్పాడు. గౌరవ గార్డెన్ వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వితే విగ్రహాలు బయటపడతాయని చెప్పిందంటూ శిగం ఊగాడు. రెండు అడుగుల లోతుతో ఆ విగ్రహాలు ఉన్నాయని అమ్మవారు తనకు చెప్పిందని చుట్టుపక్కల వారితో చెప్పాడు. అతడి మాటలు నమ్మిన స్థానికులు వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వకాలు చేపట్టాలి అనుకున్నారు.తాజాగా స్థానికుల అంతా కలిసి పూజలు చేసి అంజి చెప్పిన ప్రాంతంలో పూజలు చేసి, విగ్రహాల కోసం తవ్వకాలు మొదలుపెట్టారు. చెప్పినట్లుగానే రెండు అడుగులు తవ్వగానే గంగమ్మ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అందరూ కలిసి అమ్మవారి విగ్రహాన్ని నీటితో కడిగి, పసుపు, కుంకుమ రాశారు. పూలు, నిమ్మకాయలు పెట్టి పూజలు చేస్తున్నారు.ఈ విషయం అనంతపురం అంతా వ్యాపించడంతో అమ్మవారిని చూసేందుకు ప్రజలు తరలి వస్తున్నారు. అమ్మవారిని చూసి విగ్రహం మీద పసుపు, కుంకుమ వేసి పూజలు చేస్తున్నారు. అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నారు. విగ్రహాలు బయటపడటంతో అంజి చెప్పిన మాటలు నిజమేనని అందరూ భావిస్తున్నారు. ఆయనకు గంగమ్మ అమ్మవారు ఒంటి మీదికి వస్తున్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన అనంతపురంలో హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు ఈ విషయం పోలీసులకు తెలియడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు స్థానికులు అంతా కలిసి అమ్మవారికి ఆలయం కట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు మొదలు పెడతామని చెప్తున్నారు. ఈ ఆలయంలో అంజినే పూజారిగా ఉంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన మూలంగానే అమ్మవారు బయటకు వచ్చారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్తున్నారు.

# ఏపీలో ఏప్రిల్ నెలలో 'మన ఇంటికి మన మిత్ర' కార్యక్రమం

అమరావతి :ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించడానికి ఏప్రిల్ నెలలో 'ప్రతి ఇంటికి మనమిత్ర' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి స్మార్ట్‌ఫోన్లలో 9552300009 నంబర్ను సేవ్ చేసి సేవల గురించి వివరిస్తారని ఎంఈఓ శాఖ కార్యదర్శి భాస్కర్ వెల్లడించారు. ప్రస్తుతం 210 సేవలు అందుతున్నాయని చెప్పారు. అన్ని రకాల ధ్రువపత్రాలను వాట్సాప్లోనే అందిస్తామని తెలిపారు.

# తమ్ముళ్ల వాయిస్ ఏదీ

విజయవాడ, మార్చి 26, లుగుదేశం పార్టీలో సీనియర్ నేతలు యాక్టివ్ గా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. అధికారంలో లేనప్పుడే నయం. అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు రాక కొందరు, మంత్రి పదవులు దక్కక మరికొందరు మూగవోయారు. అందరూ జూనియర్ నేతలు కావడంతో ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలకు సరిగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. కొందరు తమకేం పట్టిందని వ్యవహరిస్తుండగా, మరికొందరు ఏం మాట్లాడితే ఏం జరుగుతందోనన్న భయంతో జూనియర్ నేతలు గళం విప్పడం లేదు. దీంతో టీడీపీ నేతల నుంచి గట్టి కౌంటర్ ఇవ్వడం లేదన్న విమర్శలు ఆ పార్టీ క్యాడర్ నుంచే వినిపిస్తుండటం విశేషం. రాజకీయాల్లో అనుభవం చాలా ముఖ్యం. ఎవరికి ఏ రకమైన సమాధానం చెప్పాలన్నది డక్కీమొక్కీలు తిన్న నేతలకు మాత్రమే తెలుస్తుంది. కొత్తగా తొలిసారి ఎన్నికయిన వారిలో కొందరు మినహాయించి మిగిలిన వారిలో పార్టీ తరుపున కౌంటర్ ఇవ్వాలన్న స్పృహ కూడా లేదని టీడీపీ సోషల్ మీడియాలో సొంత క్యాడర్ నుంచి విమర్శలువినిపిస్తున్నాయి. ఉండటానికి ఇరవై మందికిపైగా మంత్రులున్నప్పటికీ ఘాటుగా రిప్లై ఇచ్చేవారు ఒకరిద్దరు మినహాయించి ఎవరూ మాట్లాడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు చిలకలూరిపేటమాజీ ఎమ్మెల్యే విడదల రజనీపై కేసు నమోదు చేసిన సంఘటనపై ఆమె అనేక ఆరోపణలు చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగమని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుపై కూడా విమర్శలు చేశారు కానీ టీడీపీ నుంచి ఒక్క మంత్రి కూడా దీనిపై స్పందించలేదు. రజనీ చేసిన తప్పులను ఎండగట్టే ప్రయత్నం చేయలేదు. చివరకు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు నేరుగా రంగంలోకి దిగి తాను కౌంటర్ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్తిపాటి పుల్లారావు స్పందించినప్పటికీ దానికి అంతగా ప్రాచుర్యం లభించలేదు. మంత్రులు ఇంత మంది ఉండి ఏం చేస్తున్నారన్న ప్రశ్నను తెలుగు తమ్ముళ్లు లేవనెత్తుతున్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో పాటు ఐపీఎస్ అధికారి చేసిన ఫిర్యాదు ఉన్నప్పటికీ ధీటుగా బదులివ్వలేని పరిస్థితి అమాత్యులకు ఎందుకు ఉందని నిలదీస్తున్నారు. ఇలాగే కొనసాగితే ప్రతిపక్ష విమర్శలను ప్రజలు నమ్మే అవకాశముందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి... దీంతో పాటు వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పై విపరీతమైన నెగిటివ్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చంద్రబాబు చెబుతున్నప్పటికీ ఆ విషయాన్ని ప్రజల్లో చేరవేయడంలో మంత్రులు ఎవరూ సక్సెస్ కాలేదంటున్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడిన విషయంపై వెంటనే చంద్రబాబు రియాక్ట్ అయ్యారు. ఆదుకుంటామని చెప్పారు.కానీ మంత్రులు ఎవరూ దీనిపై పెద్దగా స్పందించకపోవడం కూడా తమ్ముళ్ల ఆగ్రహానికి కారణమయింది. ప్రజల్లో వ్యతిరేకత ప్రబలే విధంగా, వైసీపీ అధినేత జగన్ కు హైప్ లభించేలా ప్రచారం జరుగుతున్నా దానిని పట్టించుకోకుండా అత్యధిక శాతం మంత్రులు మౌనంగా ఉండటాన్ని తప్పుపడుతున్నారు. ఒకరిద్దరు మంత్రులు మినహాయించి ఎవరూ యాక్టివ్ గా లేకపోవడం పార్టీలోనే విమర్శలకు తావిస్తుంది. చంద్రబాబు మరోసారి కేబినెట్ సమావేశంలో క్లాస్ పీకాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు తమ్ముళ్లు

# ఆర్వోబీలతో మహార్ధశ

గుంటూరు, మార్చి 26, ఏపీలో కొత్తగా మరో ఆర్‌వోబీ నిర్మాణం కానుంది. ఏపీలో టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత.. పలు ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు లభిస్తు?న్నాయి. ఈ క్రమంలోనే కేంద్రం నుంచి ఏపీకి మరో గుడ్ న్యూస్ అందింది. మంగళగిరిలో ఆర్‌వోబీ నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.129.18 కోట్లతో మంగళగిరి ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఆ మేరకు నిధులు మంజూరు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. మంగళగిరిలో ఆర్‌వోబీ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైల్వే శాఖను ఇటీవల అభ్యర్థించారు. కేంద్ర మంత్రి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ.. మంగళగిరిలో నాలుగు వరుసల ఆర్‌వోబీ నిర్మాణానికి అనుమతులు, నిధులు మంజూరు చేసింది.గుంటూరులోని గడ్డిపాడు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సైతం రైల్వేశాఖ ఇటీవల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. గడ్డిపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 107.79 కోట్లు మంజూరు చేసింది. రైల్వే గేటు కారణంగా ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో విజయవాడవైపు వెళ్లే వారికి నిరీక్షణ తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ఆర్‌వోబీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. గుంటూరు-నంబూరు రైల్వేస్టేషన్ల మధ్య గడ్డిపాడు వద్ద నాలుగు వరుసలుగా దీనిని నిర్మిస్తారు. ఈ ఆర్వోబీ నిర్మాణం పూర్తయితే పేరేచర్ల నుంచి విజయవాడ వెళ్లేవారికి అనుకూలంగా ఉంటుంది.

# స్మార్ట్ మీటర్ స్కాం...

ఏలూరు, మార్చి 26 కర్ణాటక ప్రభుత్వ విద్యుత్ శాఖలో భారీ కుంభకోణం చోటు చేసుకుందా? అంటే తాజాగా బీజేపీ ఆరోపణలను పరిగణలోకి తీసుకుంటే అవుననే అనిపిస్తోంది. అదటుంచి ఈ కుంభకోణం తీరును గమనిస్తే.. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నేతృత్వలోంని వైసీపీ ప్రభుత్వం ఎలాగైతే స్మార్ట్ మీటర్ల పేరిట భారీ స్కామ్ చేసిందని అప్పటి ప్రతి పక్షం టీడీపీ ఆరోపించిందో.. ఇప్పుడు కర్ణాటకలోనూ అలాగే జరుగుతోంది.కర్ణాటకలో స్మార్ట్ మీటర్ కొనుగోలులో ఏకంగా ?7,500 కోట్ల స్కాం జరిగిందని ప్రతిపక్షం బీజేపీ ఆరోపించింది. సదరు టెండర్‌ను తయారీదారులకు కాకుండా సరఫరాదారులకు కేటాయించడం వల్ల స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా పెంచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు, సాఫ్ట్‌వేర్ మద్దతునిచ్చే సంస్థ ఇప్పటికే బ్లాక్‌లిస్ట్ అయిన కంపెనీ అని విమర్శలు వచ్చాయి.ఇతర రాష్ట్రాలతో పోల్చితే కర్ణాటకలో స్మార్ట్ మీటర్ ధరలు భారీగా పెరిగాయి. ఏషియానేట్ న్యూస్‌కు లభించిన డాక్యుమెంట్ల ప్రకారం, సింగిల్ ఫేజ్ మీటర్ ధర ?950 నుంచి ?4,998కి పెరిగింది. మరో రకమైన సింగిల్ ఫేజ్ మీటర్ ధర ?2,400 నుంచి ?9,000కి పెరిగింది. త్రిఫేజ్ మీటర్ ధర అయితే ఏకంగా ?2,500 నుంచి ?28,000కి పెరిగింది.

గతంలో ఏపీలోనూ ఇలాంటి ఆరోపణలే వచ్చాయి.ఆంధ్రప్రదేశ్ లో రూ.ఏడు వేలు మీటరును రూ.36 వేలు విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. గతంలో టీడీపీ నేత.. సోమిరెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇతర రాష్ట్రాలు ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ.4 వేలకు కొంటుంటే వైసీపీ ప్రభుత్వం రూ.36 వేల కు కొనుగోలు చేసింది ఈ స్మార్ట్ మీటర్ల కొనుగోలులో రూ.17 వేల కోట్ల అక్రమాలు జరిగాయి. ఈ భారాన్ని అప్పటి ప్రభుత్వం కరెంటు బిల్లుల్లో వేసి వసూలు చేయాలని నిర్ణయించింది. పొలాల్లో వ్యవసాయ బావులకు వాడుతున్న మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, మోటార్లకన్నా మీటర్ల ధర రెట్టింపు ఉందని అన్నారు. 'రాజస్థాన్‌లో స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి రూ.7900 కోట్ చేశారు. ఛండీగఢ్ ప్రభుత్వ కంపెనీ రూ.7100 కోట్ చేసింది. మన రాష్ట్రంలో మాత్రం స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి ఏకంగా రూ.36,975కు టెండర్ ఖరారు చేశారు. అని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్‌కు ?900 సబ్సిడీ ఇస్తోంది. ఇతర రాష్ట్రాల్లో ఈ మొత్తాన్ని టెండర్ కంపెనీలకు మంజూరు చేసి, ప్రజలపై భారం తగ్గించగా, కర్ణాటక ప్రభుత్వం మాత్రం మొత్తం డబ్బును టెండర్ సంస్థలకు చెల్లించడంతోపాటు వినియోగదారుల నుంచి కూడా అధిక వసూళ్లు చేపట్టింది. ఒక్కో మీటర్‌పై ?9,260 అదనంగా ఖర్చు అవుతోందని ఏషియానేట్ ప్రత్యేక నివేదిక వెల్లడించింది.బెస్కాం, మెస్కాం, హెస్కాం, జెస్కాం, సెస్కాం కలిసి మొత్తం 8 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం ?7,408 కోట్ల అదనపు వ్యయం అయింది. ఈ భారీ మొత్తాన్ని ఎవరికి లాభంగా మళ్లించారు? ఏ కారణంతో స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా పెంచారు? టెండర్‌లో జరిగిన గోల్‌మాల్‌కు ఎవరు బాధ్యత వహించాలి? ఈ ప్రశ్నలు సంధిస్తూ హౌస్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని ప్రతి పక్షం బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# అందానికి అందం.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. వంటగదిలోనే దివ్యౌషధం!



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో కాలుష్యం, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మన చర్మం తన సహజమైన మెరుపును కోల్పోవడం సాధారణమైపోయింది. ముఖ్యంగా ఎండా కాలంలో సూర్యకిరణాల తాపం, దుమ్ము, ధూళి చర్మాన్ని నిర్జీవంగా మార్చేస్తాయి. మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు మరింత కలవరపెడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఖరీదైన బ్యూటీ ఉత్పత్తులను వాడటం కంటే, మన ఇంటి చికెన్‌లో లభించే అల్లం ఒక అద్భుతమైన సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. అల్లంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా దాని సహజమైన కాంతిని తిరిగి తీసుకురావడంలో సహాయపడతాయి. మరి, అల్లంను ఉపయోగించి మీ చర్మాన్ని ఎలా మృదువుగా, సహజంగా మెరిసేలా చేసుకోవచ్చో చూద్దాం. సహజమైన మెరుపు కోసం దివ్య ఔషధం ప్రతిరోజూ మనం ఎదుర్కొనే దుమ్ము, ధూళి, సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీస్తాయి. ఫలితంగా చర్మం తన సహజమైన కాంతిని కోల్పోతుంది. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఈ దెబ్బతిన్న కణాలను పునరుద్ధరించడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఇది చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మంచి రక్త ప్రసరణ చర్మానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. తద్వారా చర్మం లోపలి నుండి ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలకు చెక్ ! జిడ్డుగల చర్మం ఉన్నవారు తరచుగా మొటిమల సమస్యతో బాధపడుతుంటారు. అల్లం ఈ సమస్యకు ఒక అద్భుతమైన పరిష్కారం. ఇందులోనే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్‌పై ఉండే హానికరమైన బ్యాక్టీరియాను మాయం చేస్తాయి. ఇది మొటిమల ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా అల్లం చర్మంపై ఉండే మచ్చలను క్రమంగా తగ్గిస్తుంది, చర్మపు రంగును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ చర్మం తన స్థితిస్థాపకతను కోల్పోవడం సహజం. దీనివల్ల ముడతలు, సన్నని గీతలు వంటి వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపిస్తాయి. అల్లంలో ఉండే సహజ సమ్మేళనాలు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. కొల్లాజెన్ చర్మాన్ని దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి అల్లంను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా ఉంచుతుంది, ముడతలు తక్కువగా కనిపిస్తాయి. సన్ ట్యాన్ నుండి రక్షణ వేసవి కాలంలో సూర్యుని తీవ్రమైన కిరణాలు చర్మానికి హాని కలిగిస్తాయి. దీంతో చర్మం కమిలిపోవడం (సన్ ట్యాన్), మంట వంటి సమస్యలు వస్తాయి. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . సన్‌బర్న్ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది, తద్వారా చర్మం మృదువుగా ఉంటుంది. వైద్యులు ఏం చెబుతున్నారంటే? అల్లంను ఎలా ఉపయోగించాలి? ఒక టీస్పూన్ అల్లం రసంలో అర టీస్పూన్ తేనె కలిపి ముఖానికి పట్టించి 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఇది చర్మానికి తక్షణ కాంతినిస్తుంది. అంతే కాకుండా అల్లం రసం , కలబంద గుజ్జును బాగా కలిపి ముఖానికి రాయాలి. ఇది చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది. మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మరో వైపు ప్రతిరోజూ ఒక కప్పు అల్లం టీ తాగడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోతాయి, ఇది చర్మాన్ని లోపలి నుండి శుభ్రంగా , ఆరోగ్యంగా ఉంచుతుంది. కొద్దిగా అల్లం పొడిని తేనె , చక్కెరతో కలిపి చర్మానికి సున్నితంగా రుద్దడం వల్ల చర్మంపై పేరుకుపోయిన మృతకణాలు తొలగిపోతాయి . చర్మం తాజాగా కనిపిస్తుంది.

# ఉదయాన్నే గుప్పెడు ఈ సీడ్స్ తింటే చాలు.. కొలెస్ట్రాల్ వెన్నలా కరిగిపోవాల్సిందే!

ప్రకృతి మనకు అందించిన అద్భుతమైన ఆహారాలలో పొద్దుతిరుగుడు విత్తులు ఒకటి. ఇవి చూడ్డానికి చిన్నగా కనిపించినా.. ఈ గింజల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. చాలా మంది పొద్దుతిరుగుడు విత్తనాలను స్నాక్స్‌గా తింటారు. కానీ వీటిని ఉదయాన్నే తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. శరీరం రోజంతా ఆరోగ్యంగా , శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. పొద్దుతిరుగుడు విత్తనాల్లో పోషకాలుముఖ్యంగా పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, సెలీనియం, లినోలెయిక్ ఆమ్లం (ఒమేగా-6 కొవ్వు ఆమ్లం), ప్రొటీన్లు, ఫైబర్ , అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శక్తిని పెంచుతాయి: ఉదయం పూట పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల మీకు తక్షణ శక్తి లభిస్తుంది. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడతాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు వీటిని తీసుకోవడం వల్ల మీరు రోజంతా ఉత్సాహంగా ఉంటారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: ఈ విత్తనాల్లో లినోలెయిక్ ఆమ్లం (ఒమేగా-6 కొవ్వు ఆమ్లం) ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, వీటిలో ఉండే మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ ఇ, సెలీనియం వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కణాలను నష్టం నుండి రక్షిస్తాయి. తద్వారా రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. వ్యాధుల నుండి శరీరాన్ని కాపాడతాయి. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: దీనిలోని విటమిన్ ఇ చర్మానికి, జుట్టుకు చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి, మృదువుగా చేయడానికి , యవ్వనంగా కనిపించేలా చేయడానికి సహాయపడుతుంది. అలాగే, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం తినడం వల్ల మీ చర్మం, జుట్టు ఆరోగ్యంగా, అందంగా ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఉదయం పూట



వీటిని తినడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ రోజంతా సక్రమంగా పనిచేస్తుంది. మీరు తేలికగా మరియు ఆరోగ్యంగా ఉంటారు. మధుమేహాన్ని తగ్గిండమే కాదు.. గుండె బలాన్ని రెట్టింపు చేసే అద్భుత ఆరోగ్య పానీయం..! బరువు తగ్గడానికి సహాయపడతాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఫైబర్ , ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది . ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. తద్వారా మీరు తక్కువగా ఆహారం తీసుకుంటారు . బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని చేర్చుకోవడం వల్ల మీరు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించవచ్చు. ఎముకలను బలంగా చేస్తాయి: దీనిలోని మెగ్నీషియం , ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి , ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా ఉండటానికి పొద్దుతిరుగుడు విత్తనాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి: పొద్దుతిరుగుడు విత్తనాల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి అవసరం. సెరోటోనిన్ ఒక న్యూరోట్రాన్స్మిటర్, ఇది మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఉదయం పూట పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల మీరు రోజంతా ప్రశాంతంగా మరియు సంతోషంగా ఉంటారు. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం ఎలా తినాలి? పొద్దుతిరుగుడు విత్తనాలను ఉదయం తినడానికి చాలా మంచిది. నేరుగా గుప్పెడు పొద్దుతిరుగుడు విత్తనాలను తినవచ్చు. వీటిని వేయించి లేదా పచ్చిగా కూడా తినవచ్చు. వేయించిన విత్తనాలు రుచిగా ఉంటాయి, కానీ పచ్చి విత్తనాల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మీ ఉదయపు ఓట్‌మీల్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది ఓట్‌మీల్‌కు రుచిని, పోషకాలను జోడిస్తుంది . అంతే కాకుండా యోగర్ట్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది యోగర్ట్‌కు కరకరలాడే ఆకృతిని , పోషకాలను జోడిస్తుంది. ఉదయపు స్మూతీస్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది స్మూతీస్‌కు పోషకాలను , చిక్కదనాన్ని జోడిస్తుంది. అంతే కాకుండా ఉదయం సలాడ్స్‌లో పొద్దుతిరుగుడు విత్తనాలను కలపండి. ఇది సలాడ్స్‌కు రుచిని మరియు పోషకాలను జోడిస్తుంది.

# రాత్రి పడుకునే ముందు ఇవి తింటే మీకు నిద్రలేమి, అనారోగ్యాలు!


మన ఆరోగ్యంలో ఆహారం పాత్ర గణనీయంగా ఉంటుంది. ఎప్పుడు, ఎటువంటి ఆహారాలు తీసుకోవాలి? ఏ సమయంలో వేటికి దూరంగా ఉండాలి? అనేది ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. ముఖ్యంగా రాత్రివేళ మన శరీరానికి ఎంత అవసరమో అంత నిద్ర కచ్చితంగా పోవాలి. ఇక మంచిగా హాయిగా నిద్రపోవాలి అనుకునేవారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి పడుకునే ముందు తీసుకోకూడని ఆహారాలు నిద్రకు ఉపక్రమించే రెండు గంటల ముందే ఆహారాన్ని తీసుకోవాలి. అయితే రాత్రివేళ తెలిసి తెలియక కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే నిద్ర భంగం కలుగుతుంది. నిద్రపోవడం కష్టంగా మారుతుంది. ఇక రాత్రివేళ పడుకునే ముందు తీసుకోకూడని ఆహారాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రాత్రి ఇవి తీసుకుంటున్నారా? ఆరోగ్యంపై ప్రభావం రాత్రివేళ పడుకునే ముందు కొన్ని రకాల ఫుడ్స్, డ్రింక్స్ తీసుకోకూడదు. వీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు పెరిగి సరిగ్గా నిద్ర పట్టకపోవచ్చు. సరిగ్గా పడుకునే సమయానికి ముందు తినే ఆహారం జీర్ణ వ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. త్వరగా నిద్రపోకుండా చేస్తుంది. ఇక రాత్రివేళ పడుకునే ముందు కాఫీ, టీ, చాక్లెట్లని తీసుకోకుండా ఉంటే మంచిది. వీటివల్ల నిద్ర భంగం కలుగుతుంది. ఇవి తింటే నిద్రా భంగం రాత్రి సరిగ్గా పడుకునే సమయానికి ముందు బాగా కారం, మసాలాలు ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదు. వీటిని తీసుకుంటే శరీర వేడి పెరిగి నిద్ర రాకుండా చేస్తుంది. పిజ్జాలు, బర్గర్లు, హెవీ ఫ్యాటీ ఫుడ్స్ తీసుకోకూడదు. ఇవి తీసుకుంటే నిద్రకు అసౌకర్యం కలుగుతుంది. నిద్ర పట్టకుండా ఇబ్బంది పడతారు. అంతే కాదు రాత్రివేళ పడుకునే ముందు తీపి పదార్థాలను కూడా తినకూడదు. ఇవి కూడా మనకు నిద్ర భంగాన్ని కలిగిస్తాయి. నిద్రవేళలో ఇవి ఆహారంగా తీసుకుంటే నిద్రలేమి నిద్రకు ముందు పచ్చి ఉల్లిపాయలు తినకూడదు. ఇవి జీర్ణవ్యవస్థలో గ్యాస్ ఏర్పడేలా చేసి నిద్రకు భంగం కలిగిస్తాయి. ఇక నిద్రకు ముందు ఎనర్జీ డ్రింక్స్ కూడా తాగకూడదు. నిద్రకు ముందు ఆల్కహాల్ తీసుకోవడం కూడా నిద్రలో నాణ్యతను తగ్గిస్తుంది . నిద్ర వేళకు ఎక్కువ నీరు తాగకూడదు. ఒకవేళ అలా తాగితే అర్ధరాత్రి మూత్ర విసర్జనకు లేవవలసి వస్తుంది. దీనివల్ల నిద్ర భంగం కలుగుతుంది. రాత్రివేళ సిట్రస్ పండ్లు తినకూడదు. ప్రశాంతంగా నిద్ర పోవాలి అనుకునే వాళ్ళు నైట్ ఆహారం విషయంలో పైన పేర్కొన్న వాటిని తినకుండా ఉంటేనే మంచిది.




గుండె జబ్బులు ఉన్నవారికి నడక నిజంగా మంచిదేనా? వైద్యులు ఏం చెబుతున్నారంటే?

గుండె.. మన శరీరానికి ఇంజిన్‌లాంటిది. అది నిరంతరం పనిచేస్తూ ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. కానీ నేటి జీవనశైలిలో గుండె జబ్బులు సర్వసాధారణమైపోయాయి. ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి వంటి కారణాల వల్ల గుండె ఆరోగ్యం క్షీణిస్తోంది. అయితే గుండె జబ్బులు ఉన్నవారు వ్యాయామం చేయాలంటే భయపడాల్సిన అవసరం లేదు. సరైన వ్యాయామం గుండెకు మేలు చేస్తుంది. వాటిలో నడక చాలా ఉత్తమమైనది. గుండె రోగులకు నడక నిజంగా మంచిదేనా? గుండె జబ్బులు ఉన్నవారికి నడక ఒక అద్భుతమైన వ్యాయామం. ఇది సులభంగా చేయగలిగేది, ఖర్చు లేనిది, అంతేకాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుంది. నడక గుండె కండరాలను బలోపేతం చేస్తుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇంకా చెప్పాలంటే, నడక ఒక మాయాజాలంలా పనిచేస్తుంది. నడకతో గుండెకు కలిగే ప్రయోజనాలు: నడవడం వల్ల గుండె కండరాలు మరింత బలంగా తయారవుతాయి. బలమైన గుండె మరింత సమర్థవంతంగా రక్తాన్ని పంప్ చేయగలదు, దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు సరిపడా రక్తం అందుతుంది. నడక రక్తనాళాలను విస్తరింపజేస్తుంది, తద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మంచి రక్త ప్రసరణ గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. నడక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రెగ్యులర్‌గా నడిస్తే రక్తపోటు అదుపులో ఉంటుంది. నడక శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అధిక బరువు గుండెపై అదనపు భారం వేస్తుంది. నడక కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది, తద్వారా బరువును నియంత్రించవచ్చు. ఆరోగ్యకరమైన బరువు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి గుండె జబ్బులకు మరొక కారణం. నడక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేయడం వల్ల ఎండార్ఫిన్‌లు విడుదల అవుతాయి, ఇవి సహజ సిద్ధమైన నొప్పి నివారణలు మరియు మూడ్ బూస్టర్‌లుగా పనిచేస్తాయి. మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువ. నడక రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె జబ్బులు ఉన్నవారు నడక ప్రారంభించే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నడక ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. వారు మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, మీకు ఎంత నడక సురక్షితమో సూచిస్తారు. మొదటి రోజునే ఎక్కువ దూరం నడవకండి. నెమ్మదిగా ప్రారంభించి, క్రమంగా నడక సమయాన్ని, దూరాన్ని పెంచండి. తర్వాత కొంచెం వేగం పెంచండి. మీ శరీరం అలసిపోకుండా చూసుకోండి. వారంలో చాలా రోజులు, కనీసం 30 నిమిషాలు నడవడానికి ప్రయత్నించండి. నడుస్తున్నప్పుడు నొప్పిగా అనిపిస్తే లేదా అలసటగా అనిపిస్తే వెంటనే ఆపేయండి. మీ శరీరం విశ్రాంతి కోరుతున్న సంకేతాలను గుర్తించండి. నడిచే ముందు, నడుస్తున్నప్పుడు మరియు నడిచిన తర్వాత తగినంత నీరు త్రాగండి. సౌకర్యవంతమైన, మద్దతునిచ్చే బూట్లు ధరించడం ముఖ్యం. నడక కోసం సమతలంగా, సురక్షితంగా ఉండే ప్రదేశాన్ని ఎంచుకోండి. ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించండి.






# 'స్పిరిట్' కాస్టింగ్ కాల్ పూర్తి అయినట్లేనా?



ప్రభాస్, సందీప్ వంగ కాంబోలో రూపొందబోతున్న 'స్పిరిట్' ప్రకటన వచ్చి చాలా కాలం అయింది. యానిమల్ సినిమా విడుదలైన వెంటనే స్పిరిట్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలు పెడతానంటూ సందీప్ వంగ ప్రకటించాడు. అన్నట్లుగానే స్పిరిట్ సినిమా స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి చేశాడు. ఈ సమ్మర్ నుంచి సెట్స్ పైకి వెళ్లాలని భావించాడు. కానీ షూటింగ్ ఆలస్యం అయ్యేలా ఉంది. ఆమధ్య ప్రభాస్‌కి గాయం కావడం వల్ల రాజాసాబ్, ఫౌజీ సినిమాల షూటింగ్ ఆలస్యం అవుతుంది. ఆ రెండు సినిమాల ఆలస్యం కారణంగా స్పిరిట్ సినిమా మొదలు కావడంకు మరింత ఎక్కువ సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి అని సినీ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సందీప్ వంగ ప్రస్తుతం నటీనటుల ఎంపిక విషయమై చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. గత నెలలో స్పిరిట్ సినిమా యూనిట్ సభ్యులు కాస్టింగ్ కాల్ ప్రకటన చేసిన విషయం తెల్సిందే. ప్రభాస్‌కి జోడీగా నటించబోతున్న హీరోయిన్ విషయంలో ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. ఇక ఆడిషన్స్‌కి కొత్త వారు మాత్రమే కాకుండా ఇండస్ట్రీలో ఇప్పటికే ఉన్న పలువురు సైతం ప్రభాస్ సినిమాలనే ఆసక్తితో హాజరు అయ్యారని తెలుస్తోంది. స్పిరిట్ సినిమాలో నటించాలనే ఆసక్తితో ఉన్నట్లు హీరో మంచు విష్ణు ప్రకటించిన విషయం తెల్సిందే. మరి స్పిరిట్ సినిమాలో మంచు విష్ణును సందీప్ వంగ ఎంపిక చేస్తాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. మంచు విష్ణు విషయం పక్కన పెడితే స్పిరిట్ సినిమాలో కీలక పాత్రలో నటించడం కోసం నటుడు సుహాస్ ఆడిషన్స్ ఇచ్చాడనే వార్తలు వచ్చాయి. కీలక పాత్ర కోసం సుహాస్ ఎంపిక దాదాపుగా కన్ఫర్మ్ అంటూ కొన్ని మీడియాల్లో కథనాలు వచ్చాయి. ం స్పిరిట్ సినిమాలో సుహాస్ నటించబోతున్నాడని, ఆడిషన్స్‌కి సైతం హాజరు అయ్యాడంటూ వస్తున్న వార్తలపై స్పష్టత వచ్చింది. స్వయంగా సుహాస్ ఈ విషయమై స్పందించాడు. స్పిరిట్ సినిమా కోసం తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. కానీ స్పిరిట్ సినిమాలో నటించడం కోసం ఆడిషన్స్‌కి హాజరు అయినట్లుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని చెప్పుకొచ్చాడు. స్పిరిట్ సినిమాలో తాను నటించడం లేదని, ప్రస్తుతం తన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను అని, స్పిరిట్ సినిమాకు సంబంధించి ఎటువంటి చర్చలు కూడా జరగలేదని సుహాస్ అన్నాడు. స్పిరిట్ సినిమాలో సుహాస్ నటించడం లేదని స్పష్టత వచ్చింది. ఇప్పటివరకు ప్రభాస్ కాకుండా ఇంకా ఎవరు నటిస్తారు అనే విషయంలో మేకర్స్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కాస్టింగ్ కాల్‌కి మంచి స్పందన వచ్చిందని సమాచారం. నటీనటులను ఎంపిక చేశారా.. కాస్టింగ్ కాల్ పూర్తి అయినట్లేనా అనేది మేకర్స్ నుంచి స్పందన రావాల్సి ఉంది. సోషల్ మీడియాలో మాత్రం హీరోయిన్స్ గురించి, విలన్ గురించి, కమెడియన్స్ గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇకపై అయినా ఆ పుకార్లకు చెక్ పడుతుందేమో చూడాలి. ప్రస్తుతం రాజాసాబ్ సినిమాను ముగించే పనిలో ఉన్న ప్రభాస్ మరో వైపు ఫౌజీ సినిమాను పూర్తి చేసేందుకు క్రమం తప్పకుండా డేట్లు ఇస్తూ వస్తున్నాడు. కనుక స్పిరిట్ సినిమా ప్రారంభం కావాలంటే కనీసం రెండు మూడు నెలల సమయం పట్టవచ్చు అని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సందీప్ వంగ చాలా స్పీడ్‌గా సినిమాలను రూపొందిస్తూ ఉంటాడు. కనుక స్పిరిట్ మొదలైతే వచ్చే ఏడాది వరకు ప్రేక్షకుల ముందుకు వచ్చే విధంగా స్పీడ్‌గా చిత్రీకరణ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. స్పిరిట్ సినిమాలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడనే విషయం తెల్సిందే.

# కశ్మీర్... సబర్మతి.. ఇప్పుడు ఛావా



విక్కీ కౌశల్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా రూపొందిన 'ఛావా' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమా విడుదల అయ్యి ఆరు వారాలు దాటినా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే ఉంది. అంతే కాకుండా సోషల్ మీడియాలోనూ ఛావా సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఛావా సినిమా నార్త్ ఇండియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. తెలుగులోనూ ఛావా సినిమా డబ్ అయి మంచి వసూళ్లు రాబట్టింది. హిందీ వర్షన్ విడుదలైన మూడు వారాలకు తెలుగులో విడుదలైనప్పటికీ మంచి ఓపెనింగ్స్ రాబట్టినట్లు చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. నార్త్ ఇండియాలో ఛావా సినిమా ఎన్నో రికార్డ్‌లను బ్రేక్ చేసింది. బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడూ లేని విధంగా భారీ వసూళ్లు రాబట్టిందని సమాచారం. ఇప్పటికే పలు రికార్డ్‌లను తన సొంతం చేసుకున్న ఛావా సినిమాకు మరో అరుదైన గౌరవం దక్కింది. సినిమా విడుదల సమయంలో ఎక్కడ చూసినా ఛావా గురించి చర్చ జరుగుతుంది అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. తక్కువ సమయంలోనే అత్యధిక వసూళ్లు రాబట్టడంతో పాటు, హిందువుల గొప్పతనం చాటే విధంగా ఉందంటూ ప్రశంసలు దక్కించుకుంది. ఒక వైపు సినిమాకు ప్రశంసలు దక్కడంతో పాటు మరో వైపు సినిమాను విమర్శించే వారు ఉన్నారు.ఒక మతానికి చెందిన వారు ఛావా సినిమాపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు కలిసి మెలిసి ఉన్న వారి మధ్య గొడవలు పెట్టే విధంగా ఛావా ఉంది అంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, ఏం జరిగినా ఛావా సినిమాకు దక్కాల్సిన గౌరవాలు దక్కుతున్నాయి. తాజాగా ఛావా సినిమాకు మరో అరుదైన గౌరవం దక్కింది. ఏకంగా భారత పార్లమెంట్ భవనంలో ఛావా సినిమాను ప్రదర్శించేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. మార్చి 27న సినిమాను పార్లమెంట్ ఆవరణలో స్క్రీనింగ్ చేయబోతున్నారు. ఈ స్క్రీనింగ్‌కు భారత ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, చిత్ర యూనిట్ సభ్యులు హాజరు కానున్నారు. ఇటీవల కాలంలో భారత పార్లమెంట్ ఆవరణలో 2022లో విడుదలైన 'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాను స్క్రీనింగ్ చేశారు. కశ్మీర్ పండిట్ల బహిష్కరణ నేపథ్యంలో ఆ సినిమా సాగుతుంది. పార్లమెంట్ సభ్యుల కోసం ఆ సమయంలో స్క్రీనింగ్ చేశారు. ఆ తర్వాత ది సబర్మతి రిపోర్ట్ సినిమాను సైతం పార్లమెంట్‌లో స్క్రీనింగ్ చేశారు. 2002 గుజరాత్ రైలు దహన ఘటన ఆధారంగా రూపొందిన ఆ సినిమా పెద్ద దుమారం రేపింది. ఇప్పుడు కొత్తగా దుమారం రేపుతున్న ఛావా సినిమాను పార్లమెంట్‌లో స్క్రీనింగ్ చేసేందుకు సిద్ధం కావడం చర్చనీయాంశం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి కనబరుస్తున్న కారణంగా ఛావా సినిమా పార్లమెంట్‌లో స్క్రీనింగ్ కాబోతున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఛావా సినిమా స్క్రీనింగ్‌ను కొందరు వ్యతిరేకిస్తున్నారు.

# మ్యాడ్ బోయ్స్ మైండ్ బ్లోయింగ్ కాంప్లిమెంట్స్!

నార్నే నితిన్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది అన్న సంగతి తెలిసిందే. తొలి సినిమా 'మ్యాడ్' తో మంచి విజయం అందుకున్నాడు. నలుగురులో తాను సమాన పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలందుకు న్నాడు. ఇప్పుడదే సినిమాకు సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్' కూడా చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా నార్నే నితిన్ ఎన్టీఆర్ గురించి కొన్ని విషయాలు పంచుకున్నాడు.'నా తొలి సినిమా నుంచి మా బావ ఎన్టీఆర్ సలహాలు ఇస్తుంటారు. ఆయన చెప్పిన ప్రతీ మాటను మనసులో ఉంచుకుని మలుచుకుంటాను. భవిష్యత్ లో నూ ఆయన సలహాలు తీసుకుంటాను. తొలి సినిమాతో హిట్ కొట్టడంపై ఆయన చాలా సంతోషించారు. మొదటి సినిమాతో హిట్ కష్టం రా? అన్నారు. కానీ నువ్వు హిట్ కొట్టావ్. కెరీర్ జాగ్రత్తగా ప్లాన్ చేసుకుని ముందుకెళ్లు అన్నారు. ఆయన కాంప్లిమెంట్ ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు.



సినిమాలో మరో కీలక పాత్ర పోషించిన సంగీత్ శోభన్ ఏమన్నాడంటే? 'మ్యాడ్' రిలీజ్ తర్వాత నా ఫ్రెండ్ వాళ్ల అన్నయ్య సంగీత్ ఈవెంట్ కి వెళ్లాను. అక్కడకు రామ్ చరణ్ కూడా వచ్చారు. ఆయన నన్ను గుర్తు పెట్టి ముగ్గురు బాగా చేసారన్నారు. ఆయన్ని కలుస్తానని ఎప్పుడూ అనుకోలేదు. అనుకోకుండా జరిగింది. నన్ను చూడగానే ఆయన గుర్తు పట్టారు. నేను షాక్ అయ్యాను మ్యాడ్ లో నటించింది నేను అని ఎవరూ చెప్పకుండానే గుర్తు పట్టారు. అదే నాకు గొప్ప కాంప్లిమెంట్. సాధారణంగా అంత పెద్ద వ్యక్తులు పేర్లు మర్చిపోతుంటారు. అలాంటింది రామ్ చరణ్ నన్ను గుర్తు పట్టడం చాలా సర్ ప్రైజింగ్ గా అనిపించింది. 'ఇంట్లో నాన్న నా విషయంలో చాలా స్ట్రిక్ట్ గా ఉంటారు. ఏదైనా బాగోలేదు అంటే ముఖం మీదనే తిడతారు. నా మీద జోకులేసి గ్రౌండెడ్ గా ఉంచింది మా నాన్నే. ఆయన 'మ్యాడ్' చూసిన తర్వాత పర్వా లేదురా. బాగానే ఇంప్రూవ్ అయ్యావ్. వెబ్ సిరీస్ లు సరిగ్గా చేయలేదు కానీ సినిమా బాగా చేసావ్ అన్నారు. స్క్రీన్ ప్రజెన్స్ బాగుంది. కాన్ఫిడెంట్ గా ఉన్నావ్. ఇంకా మంచి పోజిషన్ కి వెళ్తావ్ అన్నారు. నాకు చాలా సంతోసంగా అనిపించింది' అన్నారు.



# పూజా హెగ్డే ఎక్కువగా ఊహించుకుంటుందా..!

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే మూడు సంవత్సరాలుగా ఒక్క తెలుగు సినిమాలోనూ నటించలేదు. ఈమె చివరిగా 'ఆచార్య'లో గెస్ట్ రోల్‌లో కనిపించగా, ఎఫ్ 3 లో ఐటెం సాంగ్‌లో కనిపించింది. హీరోయిన్‌గా నటించి దాదాపు ఐదేళు అవుతుంది. టాలీవుడ్‌కి పూజా హెగ్డే దాదాపుగా దూరం అయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా దక్కిన స్టార్‌డంతో కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ పూజా హెగ్డే ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కోలీవుడ్‌లో మూడు సినిమాలు, హిందీలో రెండు సినిమాలను చేస్తుంది. నటిగా ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్నా టాలీవుడ్‌లో నటించడం లేదనే అసంతృప్తి ఫ్యాన్స్‌లో ఉంది. హీరోయిన్‌గా మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో పూజా హెగ్డే గురించి కొందరు కావాలని, డబ్బులు ఖర్చు చేసి మరీ తప్పుడు ప్రచారం చేశారట. ఈ విషయాన్ని స్వయంగా పూజా హెగ్డే ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. నా ఎదుగుదలను తట్టుకోలేక కొందరు నాపై తప్పుడు ప్రచారం చేయించారు. సోషల్ మీడియాలో నాపై ట్రోల్స్ చేయించారు. అందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు అయినట్టు నాకు తెలిసింది. నాపై వారు చేసిన ట్రోలింగ్‌కు చాలా బాదేసింది. ముఖ్యంగా నా కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక క్షోభను అనుభవించారు. నా తల్లిదండ్రుల బాధ చూడలేక ట్రోలింగ్ ఆపమని విజ్ఞప్తి చేస్తే డబ్బులు డిమాండ్ చేశారని పూజా షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. నేను ఎవరికీ చెడు చేయలేదు, ఎవరిని ఇబ్బంది పెట్టలేదు. అయినా ఎందుకు కోట్లు ఖర్చు చేసి మరీ నాపై ట్రోలింగ్ చేయించారు అనేది అర్థం కాలేదని పూజా హెగ్డే ఆవేదన వ్యక్తం చేసింది. తనపై వస్తున్న ట్రోల్స్‌ను పట్టించుకోకుండా కెరీర్‌పై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నాను. తన గురించి జరిగిన తప్పుడు ప్రచారం గురించిన నిజానిజాలు తప్పకుండా బయటకు వస్తాయనే నమ్మకంను పూజా హెగ్డే వ్యక్తం చేసింది. తనను కోట్ల రూపాయలు ఖర్చు చేసి ట్రోల్ చేయిస్తున్నారు అంటూ పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు షాకింగ్‌గా ఉన్నాయని, అయినా ఆమెను ట్రోల్ చేయించాల్సిన అవసరం ఎవరికి ఉందంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో పూజా హెగ్డే ఎక్కువ ఊహించుకుంటుందా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న వారికి ఏదో ఒక సమయంలో ట్రోల్స్ తప్పవు. అందరు హీరోయిన్స్ ఏదో ఒక సమయంలో విమర్శలు ఎదుర్కొన్నారు. కనుక పూజా హెగ్డే ను కావాలని ఖర్చు చేసి ట్రోల్ చేసి ఉండక పోవచ్చు అనేది కొందరి అభిప్రాయం. ఎవరు ఎంత ట్రోల్ చేసినా, కెరీర్ ఖతం అయిందని భావించినా బుట్ట బొమ్మ పూజా హెగ్డే తిరిగి పుంజుకుంది. ప్రస్తుతం కోలీవుడ్‌లో సూర్యకు జోడీగా నటిస్తున్న రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. రజనీకాంత్ కూలీ సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించబోతుంది. ఇక విజయ్ చివరి సినిమా జన నాయగన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఇటీవలే కాంచన 4 సినిమాలోనూ రాఘవ లారెన్స్‌కు జోడీగా నటించే అవకాశం ను సొంతం చేసుకుంది. కోలీవుడ్‌లోనే ఈ నాలుగు సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతుంది. మరో వైపు హిందీలో ఈమె ఇటీవల దేవ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయినా చేతిలో మరో రెండు హిందీ సినిమాలు ఉన్నాయి. కోలీవుడ్‌లో చేస్తున్న సినిమాలు హిట్ అయితే కచ్చితంగా టాలీవుడ్‌లో మళ్లీ ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అని కొందరు అంటున్నారు. మరి పూజా హెగ్డే టాలీవుడ్‌లో తిరిగి బిజీ అయ్యేనా అనేది కాలమే నిర్ణయించాలి.



# ఘాట్ కేసర్ కు మారనున్న గులాబీ మీటింగ్

హైదరాబాద్, మార్చి 26, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని వరంగల్ బదులు ఘట్‌కేసర్‌లో నిర్వహించాలని ఆ పార్టీ భావిస్తోంది. తొలుత వరంగల్‌లో నిర్వహిస్తారని ప్రచారం జరగడంతో ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేతలు వరంగల్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న దేవన్నపేట, కడిపికొండ సమీపంలోని భట్టుపల్లి స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అనూహ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ సభ నిర్వహణ స్థలాన్ని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మేడ్చల మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ సమీపంలో సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. సభా స్థలం మార్పుపై అధికారికంగా పార్టీ నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనప్పటికీ.. ఘట్ కేసర్ ను ఫైనల్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ 2001 ఏప్రిల్ 27వ తేదీన ఆవిర్భవించగా.. పార్టీ ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2021 నవంబర్ 29 దీక్ష దివస్ రోజున 'విజయ గర్జన సభ' పేరున భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అప్పట్లో పార్టీ సన్నాహాలు చేసింది. ఈ మేరకు వరంగల్ నగర శివారులోని దేవన్నపేట సమీపంలో ఉన్న నిరుప్ నగర్ తండా స్థలాన్ని పరిశీలించారు. మొత్తంగా 1100 ఎకరాల్లో సభ నిర్వహించేలా ప్లాన్ వేశారు.అందులో 300 ఎకరాల్లో సభా ప్రాంగణం, నాలుగు చోట్ల 800 ఎకరాల్లో వెహికిల్ పార్కింగ్ కోసమని అంచనా వేశారు. కానీ అప్పటికే ఆ చుట్టుపక్కల మొత్తం రైతులు వరి, పత్తి, తదితర పంటలు సాగు చేసుకుంటుండగా, ఆ పొలాలన్నీ చదును చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించి, ఆందోళనలు చేపట్టారు.రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు పొలాల వద్దే మకాం ఏర్పాటు చేసుకుని తమ భూములను చదును చేయకుండా కాపలా ఉన్నారు. అప్పటి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఇలా.. ఎవరు వచ్చినా అడ్డుకుని తమ నిరసనను వెల్లగక్కారు. కాగా అప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడం, అంతలోనే



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విజయ గర్జన సభను పార్టీ వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.గతంలో విజయ గర్జన సభ రద్దు కాగా.. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్న రజతోత్సవ సంబరాలను పార్టీ అధిష్టానం మరోసారి వరంగల్ నే ఎంచుకుంది. ఈ మేరకు కొద్ది రోజుల కిందట పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమై వరంగల్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఆ పార్టీ నేతలు దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలిస్తున్నారు.అక్కడి రైతులతో మాట్లాడి స్థలాలను వెకెట్ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతలోనే పార్టీ నిర్ణయం మారినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ రజతోత్సవ సంబరాలను హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి ఘట్ కేసర్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించినట్లు సమాచారం. సభ నిర్వహణకు స్థలం పరిశీలించాల్సిందిగా సూచించడంతో మల్లారెడ్డి ఈ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది.ఓ వైపు వరంగల్ లో సభ నిర్వహణ కోసం దేవన్నపేట సమీపంలో ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా, మరో వైపు ఘట్ కేసర్ పేరు అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో సభ ఎక్కడ జరుగుతుందోననే చర్చ జరుగుతోంది.

హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న ఘట్ కేసర్ లో నిర్వహిస్తారా.. లేదా గతంలో వరంగల్ విజయ గర్జన సభ క్యాన్సిల్ అయ్యింది కాబట్టి వరంగల్ లోనే నిర్వహిస్తారా అనేది హాట్ టాపిక్ గా మారింది.కాగా రెండు, మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించి, ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడే సభ నిర్వహించే అవకాశం ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. కాగా సభ నిర్వహణ స్థలం మార్పుపై అధికారికంగా గులాబీ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించకపోవడంతో వరంగల్ లోనే సభ ఉంటుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. మరి పార్టీ అధినేత సభ నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. ఏ స్థలాన్ని ఫైనల్ చేస్తారో చూడాలి.

## నేడు ప్రపంచ రంగస్థల దినోత్సవం




ప్రపంచ రంగస్థల దినోత్సవం ప్రతి ఏట మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా రంగస్థల కళాకారులచే జరుపబడుతున్న ఉత్సవం. ఇది 1961లో ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ వారిచే ప్రారంభించబడింది.నాటకం సర్వజనీయం, సర్వకాలీనం. ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళల్లో నాటక కళ ఒకటి. ఒక దేశం ప్రేరణా, ప్రమేయం లేకుండా ఈ నాటక కళ వివిధ దేశాల్లో విడివిడిగా ఎదిగింది. దాదాపుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, భారతదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ నాటకం రూపం మారుతుందేగానీ అంతర్లీనంగా దాని మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుంది. అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగావిరసిల్లుతుంది. ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణా రూపం మార్చుకుంటూ విశ్వజనీయమయ్యింది. దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టింది.1961లో వియన్నాలో ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ వారు నిర్వహించిన 9వ ప్రపంచ కాంగ్రెస్‌లో ఆనాటి అధ్యక్షుడు 'ఆర్వికివియా' ప్రపంచ రంగస్థల దినోత్సవ ప్రతిపాదన చేశాడు. సభ్యులందరూ ప్రతిపాదనను అంగీకరించారు. ఆ తరువాత ఏడాది పారిస్‌లో జరిగిన రంగస్థల సమాఖ్యలో పూర్తి స్థాయిలో మొదలయ్యింది.రంగస్థల దినోత్సవం ప్రపంచమంతా విస్తరించి ఐక్యరాజ్య సమితి, యునెస్కో లచే ప్రాధాన్యత పొందింది. ఈ వేడుకలలో భాగంగా అన్ని దేశాల్లో జరుగుతున్న నాటకాలు, ప్రదర్శనలు, ప్రక్రియల ప్రమాణాలపై పరిశీలకులు, నాటక ప్రియులు వచ్చి సమీక్షించుకుంటారు. ప్రతి సంవత్సరం నాటకరంగంలో నిష్ణాతులైన ఒకరిని సమన్వయకర్తగా ఎంచుకొని, ప్రముఖుల మాటగా వారి మనోగత సారాన్ని ఆ సంవత్సరపు సందేశంగా రంగస్థల ప్రపంచానికి అందిస్తారు.1962లో మొదటి ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశాన్ని జీన్ కాక్టే (ఫ్రాన్స్) అందించాడు.ప్రపంచవ్యాప్తంగా అనేక రూపాలలో నాటకాన్ని ప్రోత్సహించడం.ప్రజలకు నాటకం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కలిపించడం.విస్తృత స్థాయిలో నాటక సంస్థలకు ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులకు అవగాహన కలిపించి వారి ద్వారా నాటకరంగాన్ని అభివృద్ధి చేయడం.మానసిక ఉల్లాసంకోసం నాటకాన్ని ఆస్వాదింపజేయడం.నాటకం ద్వారా పొందుతున్న మానసిక ఉల్లాసాన్ని ఇతరులతో పంచుకోవడం.

## ఓయూలో కొనసాగుతున్న పోలీసు రాజ్యం.. విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు




హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. విద్యార్థులు నిద్ర నుంచి మేల్కొనక ముందే హాస్టల్ గదుల్లోకి ప్రవేశించి బలవంతంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లకు నిరాటంకంగా తరలిస్తున్నారు. తాజాగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో గవర్నర్ ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థి నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. ఓయూలో వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ప్రజాస్వామ్య వాతావరణాన్ని సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్నట్లుగా ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజాపాలన, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఏడో గ్యారెంటీ అని చెప్పి ఓయూను పోలీసు రాజ్యంగా మార్చి విద్యార్థుల స్వేచ్ఛ, హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూలో ఎలాంటి ఆందోళనలు చేయకూడదంటూ ఈనెల 13న జారీ చేసిన ఏకపక్ష, నియంతృత్వ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని పది రోజులుగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ఇప్పటికీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.పైగా విద్యార్థుల హాస్టల్ లోకి, తరగతి గదుల్లోకి, లైబ్రరీ లోకి పోలీసులకు అనుమతి ఇచ్చి అరెస్టులు చేపించడం దారుణం అన్నారు. ఈ విషయాలను వర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్‌కు విన్నవించుకోవడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గమని వాపోయారు. విద్యార్థులు లేవకముందే హాస్టల్ గదుల్లోకి వచ్చి వారిని బెదిరించి అరెస్టు చేస్తే అది ముమ్మాటికీ పోలీసు రాజ్యమేనని అన్నారు. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా పోయిలో ఇప్పుడు నడిచేది పోలీసుల రాజ్యమేనని ఉద్ఘాటించారు.

## విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పాలి : అదనపు కలెక్టర్ శ్రీజ

కారేపల్లి, మార్చి 26 : విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పించడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతేనని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లిలో గల సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగదులను పరిశీలించారు. వసతి గృహ భవనంలోకి వెళ్లి వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదుల్లోకి వెళ్లిన అదనపు కలెక్టర్ విద్యార్థులు ధరించిన దుస్తులు, హెయిర్ కటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బోధన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా,,అంతరాయం, హై,లో ఓల్టేజీ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## సీఎం రేవంత్ ఇలాకాలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా : పట్నం నరేందర్ రెడ్డి



కొడంగల్, మార్చి 26 : సీఎం రేవంత్‌రెడ్డి తన గురువైన ఏపీ సీఎం చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఆంధ్రాకు నీటిని తరలిస్తున్న కారణంగానే తెలంగాణలో నీటి సమస్య ఏర్పడిందని, తద్వారానే ప్రజలు తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం కొడంగల్ విచ్చేసిన ఆయన మధుసూధన్‌రెడ్డి అడ్వకేట్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి వైఖరి కారణంగానే తెలంగాణ ప్రజలు తాగు, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం పనులు పూర్తి చేస్తే నీటి ఇబ్బందులు తలెత్తి ఉండేవి కావని పేర్కొన్నారు. గతంలోని కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాలు ప్రజలు ఎటువంటి తాగు, సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనలేదని, సంతోషంగా వ్యవసాయం చేసుకోవడం జరిగిందన్నారు.మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కకుండా.. ఇంటి వద్ద మిషన్ భగీరథ నీటిని అందుకున్నట్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కంటే ఈ సారి అధికంగా వర్షాలు కురిశాయని, నీటిని కాపాడుకునే చర్యలు చేపట్టని కారణంగానే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నట్లు పేర్కొన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ పరిధిలో చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు, కుంటల్లో నీటినిల్వలు పూర్తి స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల పంట పొలాలకు పుష్కలంగా నీళు అందినట్లు తెలిపారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల ఎక్కడి పంటలు అక్కడే ఎండిపోతున్నాయని, గత రెండు రోజుల క్రితం కురిసిన ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురిసి రైతులకు అపార నష్టాన్ని మిగిల్చినట్లు తెలిపారు. రైతుల నష్టాన్ని గుర్తించే విధంగా వ్యవసాయాధికారులచే సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు రైతులకు అందకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలోని కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మార్చి 31 నాటికి రైతు భరోసా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో కేవలం ఉచిత బస్సు అమలు తప్ప మరే ఇతర పథకాలు అమలు కావడం లేదన్నారు. అధికారాన్ని దక్కించుకోవడానికి ఎన్నికల్లో నోటికి వచ్చిందల్లా మాట్లాడి.. ప్రజలను రేవంత్ ఓటు బ్యాంకులా వాడుకొన్నట్లు ఆరోపించారు. ప్రస్తుతం హామీలు అమలు చేసే పరిస్థితి లేదని సీఎం చేతులెత్తేయడం విడ్డూరంగా ఉందన్నారు. పథకాల మాట దేవుడరుగు కానీ ప్రస్తుతం రంజాన్ పండుగ సందర్భంగా పేద మైనారిటీ సోదరులకు అందించాల్సిన దుస్తులు, ఇఫ్తార్ విందు మాట కూడా ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో ప్రతి పండుగకు ప్రతి వర్గానికి పండుగ కంటే ముందుగానే సంక్షేమ ఫలాలు అందేవని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఇసుక రవాణాలపై కొరడా ఝులిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.. కానీ సొంత నియోజకవర్గంలో యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా దందాలు, భూ దందాలు కొనసాగుతున్నట్లు ఆరోపించారు. ఇసుక రవాణా ఎవరి ఆధీనంలో జరుగుతున్నాయో సీఎంనే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. చెరువులు, చెక్‌డ్యాంలలో ఇసుకను తోడేస్తున్న కారణంగా భూమిలో నీటి నిల్వలు రోజు రోజుకు పడిపోతున్నాయని, కాబట్టే వేసవి ముదరక ముందే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నట్లు పేర్కొన్నారు. సొంత నియోజకవర్గంలోని సీఎం ఆదేశాలు జారీ కాకపోవగడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.ప్రశ్నిస్తే అరెస్టులు, కేసుల వంటి పాలన సీఎం ఇలాఖాలో కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీఎం నియోజకవర్గానికి వచ్చేన ప్రతి సమయంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇబ్బందులకు పాలు పడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెషన్‌ను నిరసిస్తూ దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తే కేసులు పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కూడా కేసీఆర్, కేటీఆర్‌ల దిష్టి బొమ్మలను దహనం చేస్తే వారిపై కేసు పెట్టాలని పిటిషన్ దాఖలు చేస్తే కేసులు బనాయించడం లేదన్నారు. సీఎం ఎందుకింత వివక్షతను చూపుతున్నాడని, బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. కొడంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమ ఇసుక దందాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి అడ్వకేట్, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రావు యాదవ్, కోట్ల యాదగిరి, నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్మదాకిష్టప్ప, రమేష్‌బాబు, నవాజోద్దిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల దోపిడి చేస్తున్న ముగ్గురు మంత్రులు : ఆవునూరు మధు

ఇల్లెందు, మార్చి26 : ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు గోదావరి నీళ్లు రాకుండా రాష్ట్ర మంత్రులు ముగ్గురు జల దోపిడి చేస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరు మధు అన్నారు. గోదావరి జలాలను రోల్లపాడులో నింపి సీతారామ ప్రాజెక్ట్ రిజర్వాయర్‌ను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ రోల్లపాడు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు గోదావరి నీళ్లు అందించి ఏజెన్సీ ప్రాంతాలను సస్యశ్యామలం చేద్దామనే ఉద్దేశంతో ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముగ్గురు మంత్రులు ఏజెన్సీ ప్రాంతాలకు నీళ్లు రాకుండా, సాగర్ నీళ్లు ఉన్న ప్రాంతానికి మళ్లీ గోదావరి నీళ్లు తరలించకపోతున్నట్లు తెలిపారు.


## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రసన్నరాజ్



కట్టంగూర్, మార్చి 26 : కరువుతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరువుతో వందలాది ఎకరాల వరి పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆర్తనాదాలు పెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూసి నది నీటితో చెరువులు, కుంటలను నింపితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నీటిని సముద్ర పాలు చేసిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీరుతో పాటు 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులను రాజులు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో రాష్ట్రంలో తీవ్ర కరువు ఏర్పడిందన్నారు. ఎండిపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, నాయకులు చిట్యాల రాజిరెడ్డి, గుండాల మల్లేశ్, మేకల రమేశ్, ఊట్కూరి భిక్షం, చిట్టిమల్ల నర్సింహ, నిమ్మనుకోటి శివ, పాదూరి శిశుపాల్ రెడ్డి, తండు సోములు, లింగయ్య, శంకరయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘోర ప్రమాదం.. ఆరంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి

భద్రాద్రి కొత్తగూడెం : భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిన్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి



యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# మాజీ మంత్రి కొడాలి నానికి అస్వస్థత



వైసీపీ కీలక నేత కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఒక్కొక్కరుగా ఆసుపత్రికి వస్తున్నారు. హైదరాబాద్: వైసీపీ కీలక నేత మాజీ మంత్రి కొడాలి నాని (ఇలీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. గత రాత్రి (మంగళవారం) ఆయనకు గ్యాస్ట్రిక్ సమస్య తలెత్తడంతో ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉందని గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే వైద్యులు కొన్ని పరీక్షలు పూర్తి చేశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత కొడాలి నాని ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్టర్లు హెల్త్ బులిటెన్ విడుదల చేసే అవకాశముంది. గత రెండు రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మరోవైపు కిడ్నీ సమస్య ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కొడాలి నానికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఒక్కొక్కరుగా ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఇక గుడివాడ నియోజవర్గ పరిధిలో నాని అభిమానులు, అనుచరులు ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసుల ముందు అవినాష్ అనుచరుడు

ఎంపీ అవినాష్ అనుచరుడు పవన్ కుమారుడు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. వైఎస్ వివేకా కేసులో నిందితుడు సునీల్ ఇచ్చిన ఫిర్యాదుతో పవన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.కడప, మార్చి 26: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరుడు పవన్ కుమార్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈరోజు (బుధవారం) ఉదయం పులివెందుల పోలీసుల ఎదుట పవన్ విచారణకు హాజరయ్యారు. వైఎస్ అవినాష్ యూత్ వాట్సప్ గ్రూప్ అడ్మిన్‌గా ఉన్న పవన్‌ను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన సునీల్ యాదవ్ ఫిర్యాదుతో పవన్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణకు పిలిపించారు. ఇటీవల విడుదలైన హత్య సినిమాలోని సీన్‌లను అవినాష్ యూత్ వాట్సప్ గ్రూప్‌లో పదే పదే వైరల్ చేస్తున్నారని సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు.వైఎస్ వివేక హత్య కేసులో ఏ2 నిందితుడు సునీల్ ఫిర్యాదు మేరకు పవన్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన హత్య సినిమాలో తనను, తన తల్లిని క్రూరంగా చూపించారని, లేనివి ఉన్నట్లుగా సన్నివేశాలు చూపించారని.. అదే సన్నివేశాలను అవినాష్ అనుచరుడు పవన్... అవినాష్ యూత్ వాట్సప్ గ్రూప్‌లో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అవినాష్ రెడ్డి గ్రూప్‌లో తనను, తన కుటుంబాన్ని పదే పదే అవమానిస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి పులివెందుల పోలీసులు విచారణ జరిపారు.అయితే ఈరోజు విచారణకు రావాల్సిందిగా పవన్‌కు నిన్న(మంగళవారం) పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీంతో పులివెందుల పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పవన్‌ను పోలీసులు విచారిస్తున్నారు. అలాగే వివేకా కేసుకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పులివెందుల డీఎస్పీతో పాటు సిట్ సభ్యుడు సింహాద్రిపురం ఎస్సై కూడా పవన్‌ను విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎస్సీ ఎస్టీలపై అత్యాచార నిరోధానికై జాతీయ హెల్ప్ లైన్- 14566

## నంద్యాల సబ్ -డివిజన్ మెజిస్ట్రేట్, సి .విశ్వనాథ్

నంద్యాల(విజయ సారథి):నంద్యాల పట్టణంలో షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను మరియు హత్యలను నిరోధించడానికి అత్యాచార నిరోధక చట్టం, ప్రిన్సిపల్ ఆక్ట్, 1989 అమలు కొరకు సబ్ డివిజనల్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశం, సబ్- డివిజన్, నంద్యాల సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ సబ్- డివిజనల్ మెజిస్ట్రేట్ ,సి. విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి, డి డి ఓ ,శివారెడ్డి , ఎస్సీ సంక్షేమ సోషల్ వెల్ఫేర్ అధికారి చింతామణి, ఎంపీడీవో సుగుణ శ్రీ, 13 మండలాల రెవిన్యూ మెజిస్ట్రేట్ మరియు కమిటీ సభ్యులు కొమ్ము పాలెం శ్రీనివాస్, ఎంపీపీ ప్రసాద్, రాజేశ్వరమ్మ




పాల్గొన్నారు. ఈ సమావేశం రెండు గంటలు సుదీర్ఘంగా నిర్వహించారు. సభ్యులు తెలియజేసిన అంశాలను 9 తీర్మానాలు చేశారు. అందులో ప్రధానమైనవి ,మానవ విలువలను పెంపొందించడానికి, ప్రజల మధ్య అధికారులు, ప్రజలతో మమేకమై ,గ్రామ పట్టణాల అభివృద్ధి కొరకు ,జస్టిస్ కె. పున్నయ్య తీసుకొచ్చిన సిఫార్సులను, 105 ,128, 129, జీవోలను ప్రతి నెల 30 తారీఖున సివిల్ రైట్ డే సదస్సు, ప్రజలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలతో, రెవిన్యూ, పోలీస్, సోషల్ వెల్ఫేర్ అధికారులు నిర్వహించాలని కోరారు. వివక్షత ,అంటరానితనం వల్ల అభివృద్ధి ఆటంకం అవుతుందని ,ప్రజలు, ప్రజాస్వామ్య వాదుల ,,రెవిన్యూ, పోలీస్ అధికారులుతో .ఈ సదస్సులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా తప్పుడు కుల సర్టిఫికెట్లు గుర్తించి, వారి వంశవృక్షం ద్వారా వాస్తవాలను గుర్తించాలని, కుటుంబ సభ్యుల స్టేట్మెంట్ను తీసుకోవాలని వారిపై ,వెంటనే చర్యల కొరకు రెవిన్యూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అత్యాచారానికి గురైన బాధితులను, మండల రెవిన్యూ మెజిస్ట్రేట్లు నివేదికలు సున్నంగా పరిశీలించి ,వేగవంతంగా రెవెన్యూ ఉన్నత అధికారులకు పంపాలని స్పష్టం చేశారు. సభ్యులు తెలియజేసిన గ్యాప్ లను, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని గుర్తు చేశారు. స్పెషల్ యాక్ట్ అమలు తీరులో ప్రత్యేకమైన దృష్టి చూడాలని తెలిపారు, సమావేశం అనంతరం హెల్ప్ లైన్ పని విధానం, మినీ వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు. గ్రీవెన్స్ ద్వారా బాధితుడు, ఫిర్యాదు దారుడు ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చు, బాధితులకు సంబంధించి చట్టంలోని ప్రతి నిబంధన అమలుకై పర్వేక్షించబడుతుంది, మరియు అవసరమైన సహాయం, పునరావస సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లాలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్


### రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన "3వ జిల్లా కలెక్టర్ల సమావేశం"లో పాల్గొని జిల్లా అభివృద్ధి ప్రణాళికలను వివరించిన జిల్లా కలెక్టర్



అనంతపురం(విజయ సారథి):అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు బుధవారం 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు.×- ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో, పరిశ్రమలు, సేవారంగంలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశామని తెలిపారు.- జిల్లాలో వ్యవసాయ రంగం కింద నేల ఆధారిత ఎరువులు మరియు సూక్ష్మ పోషణపై దృష్టి పెట్టామని, జెడ్.బి.ఎన్.ఎఫ్ కింద 35 వేల హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఉద్యాన శాఖ కింద ఉద్యాన పంటల విస్తరణ, మైక్రో ఇరిగేషన్, ఉత్పత్తి పరిపూర్ణత పోస్ట్ హార్వెస్టర్ మేనేజ్మెంట్ కింద లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. పశువుల కోసం పలు కార్యక్రమాల అమలు, అటవీ శాఖ కింద క్షీణించిన అటవీ భూములలో అడవుల పెంపకం, నర్సరీ, పర్యావరణ పునరుద్ధరణ చేపట్టనున్నామని, ఫిషింగ్ కింద లక్ష్యాలను సరైన విధంగా చేపట్టడం, మైనింగ్ కింద ఖనిజ ఆదాయాన్ని రూ. 70 కోట్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, పరిశ్రమల శాఖ పరిధిలో తయారీ రంగం కింద రెండు పెద్ద యూనిట్లు మరియు పలు ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఎం సూర్య ఘర్ మరియు పీఎం కుసుమ్ కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని, హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ, ఎన్.హెచ్ 544డి పనులను గడువులోపు చేపడతామని తెలిపారు. పర్యాటకం కింద మూడు క్లస్టర్ లను, మూడు సర్క్యూట్లను ఏర్పాటు చేస్తున్నామని, గుత్తి కోటకు వెళ్లేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు, అక్కడ సాహస క్రీడలు, తదితరాలను చేపడుతున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ నెల రోజుల్లోపు పూర్తి చేస్తామన్నారు. బ్యాంకింగ్ రంగంలో 23 వేల కోట్లకు రుణ సౌకర్యం కల్పించే ప్రణాళికను చేపట్టామన్నారు. జిల్లాను అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రైల్వే ఆసుపత్రుల సమస్యలపై మరియు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటుకై పార్లమెంటులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రస్తావించారు

అనంతపురం(విజయ సారథి):అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంటులో పారా-మెడికల్ సిబ్బంది నియామక సమస్యలు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు అవసరం వంటి కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.×పారా-మెడికల్ సిబ్బంది నియామక విధానంపై కీలక వ్యాఖ్యలు : - ఇప్పటివరకు ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు వంటి పారా-మెడికల్ సిబ్బంది నియామకం పబ్లిక్ అడ్వర్టైజ్‌మెంట్ ఒ నియామక కమిటీ ద్వారా జరుగుతుండేది. అయితే, ఇటీవల ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ ద్వారా మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని మార్పు చేయడం జరిగింది.- ఈ విధానం ఆసుపత్రి యాజమాన్యానికి అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలు, అనుభవం పరిశీలించే అవకాశాన్ని తగ్గిస్తోంది. అంతేకాదు, తరచూ సిబ్బంది మారడం వల్ల ఆసుపత్రి కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది. దీని ప్రభావం రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతపై పడుతోంది.- కాబట్టి, గత నియామక విధానాన్ని పునరుద్ధరించి, ఆసుపత్రి కమిటీ ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ అవసరం : - గౌరవ రైల్వే మంత్రివర్యుల సమాధానంలో 2014-15 నుంచి 5.02 లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడం గమనార్హం. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో ఇప్పటికీ సవాళ్లు ఉన్నాయి. - మన రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, గుంటకల్, గుంటూరు వంటి నాలుగు ప్రధాన రైల్వే డివిజన్లు ఉన్నప్పటికీ, ఇప్పటికీ స్వంత రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ లేదు.- దీని కారణంగా, అనేక ఉద్యోగ ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోతున్నాయి, ముఖ్యంగా రైల్వే ఆసుపత్రుల్లో. దీని వల్ల ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యత తగ్గిపోతోంది.- కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఎంపీ పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.- రైల్వే ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఎంపీ అంబికా



అభిప్రాయపడ్డారు.- ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ, నియామకాలు గతంలో ప్రత్యక్షంగా నిర్వహించేవని, కానీ ఇప్పుడు పారదర్శకత కోసం ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ ద్వారా చేపడుతున్నామని తెలిపారు. జెమ్ విధానంలో ఏమైన సమస్యలు ఎదుర్కొంటే, వాటిని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నవోదయ పరీక్ష ఫలితాల్లో సీటు సాధించిన మంత్రాలయం విద్యార్థి

మంత్రాలయం(విజయ సారథి):నవోదయ పరీక్ష ప్రవేశాల్లో సీటు సాధించిన శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థి స్థానిక శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్లో అభ్యసించిన వీర బ్రహ్మయ్య కుమారుడు కంసాలి జితేంద్ర ఈ సంవత్సరం



నిర్వహించిన ప్రవేశ ఫలితాలను ఉత్తమ మార్కులను సాధించి సీటు సంపాదించాడు. ఈ విద్యార్థి స్థానిక గ్లోబల్ జీనియస్ స్కూల్ నందు ఐదవ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రాఘవేంద్ర గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉత్తమ శిక్షణను ఇచ్చి విద్యార్థులను తమ కోచింగ్ సెంటర్ ద్వారా అభివృద్ధి చెందేలా చూస్తామని వివరించారు. ఇలాగే మున్ముందు నిర్వహించే ప్రవేశ ఫలితాలను కూడా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలియజేశారు. సీటు సాధించిన విద్యార్థిని స్కూల్ హెచ్ఎం శృతికరణం మరియు శ్రీ రాఘవేంద్ర నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ౹ా. రాఘవేంద్ర విద్యార్థిని అభినందించారు.

# ఏలేశ్వరం ఆర్టీసీ డిపో డ్రైవర్ అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని రిలే దీక్షలు.




కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కి చెందిన డ్రైవర్ ఎస్వీ రమణను జిల్లా ఆర్టీసీ అధికారులు అక్రమంగా సస్పెండ్ చేయడంపై ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు 32 రోజుల నుండి ఏలేశ్వరం డిపో ఆవరణలో అప్పటినుండి కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నారు.అధికారులకు వైఖరికి నిరసన వ్యతిరేకంగా బుధవారం కార్మికుల నినాదాలు చేస్తూ వెంటనే ఆర్టీసీ డ్రైవర్ రమణను వీధిలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా1/2019 సర్కులర్ ని కచ్చితంగా అమలు చేయాలని ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన రిలే దీక్షలు నేటికీ 24 రోజు కు చేరుకుంది .ఈ దీక్షలలో బి వి రమణ డ్రైవర్ మరియు కండక్టర్ బీవీ రమణ మరియు ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం, గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైలు..

అనంతపురం, గుంతకల్లు మీదుగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 28వ తేదీన బెంగళూరు-కలబురగి మధ్య (వయా గుంతకల్లు) అప్ అండ్ డౌన్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని అధికారులు కోరారు.గుంతకల్లు(అనంతపురం): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బెంగళూరు-కలబురగి మధ్య (వయా గుంతకల్లు) అప్ అండ్ డౌన్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎంవీటీ బెంగళూరు-కలబురగి ప్రత్యేక రైలు (నం. 06519) ఈనెల 28వ తేదీ రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరునటిరోజు ఉదయం 7.40 గంటలకు కలబురగికి చేరుకుంటుందన్నారు.తిరుగు ప్రయాణపు రైలు (నం.06520) ఈనెల 29వ తేదీ ఉదయం 9.35 గంటలకు కలబురగిలో బయలుదేరి అదేరోజు రాత్రి 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ రైలు యల్హంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, షంషాబాద్ స్టేషన్ల మీదుగా గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com